

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం



16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 27, జూన్ 2023 16 పేజీలు



కష్టాలుంటాయని తెలిసే కాంగ్రెస్‌లో చేరుతున్నా

ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలితే నా లక్ష్యం నెరవేరదు

నా లక్ష్యం కేసీఆర్‌ను ఇంటికి పంపడమే

జులై 2న ఖమ్మంలో బీఆర్ఎస్ ఆవిర్భావ సభను మించి బహిరంగ సభ

జనాలను లెక్కించుకునే బాధ్యత బీఆర్ఎస్ నేతలదే

తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించి సోనియమ్మ రుణం తీర్చుకుంటాం

కాంగ్రెస్ వేదిక నుండి పొంగులేటి స్పష్టమైన ప్రకటన

రాహుల్, ప్రయాంక, ఖర్గేలతో పాటు రేణుకా చౌదరితోనూ భేటీ

# జై కాంగ్రెస్





2లో...

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీకి జైకొట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చే విధంగా తన వంతు బాధ్యతను పోషిస్తానని అన్నారు. సోమవారం రాహుల్ గాంధీ, ఖర్గే, ప్రయాంకలతో భేటీ అయిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కష్టాలుంటాయని తెలిసి కూడా ప్రజాభీష్టం మేరకు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. జులై 2న ఖమ్మంలో తాము నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు రాహుల్, ప్రియాంకలను ఆహ్వానించామని అయితే ఈ సభ బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు మించి ఉండబోతుందని అన్నారు. ఎవరి సత్తా ఏమిటో ఈ బహిరంగ సభ ద్వారా తెలుస్తుందని సభకు హాజరయ్యే ప్రజల సంఖ్యను బీఆర్ఎస్ నేతలే లెక్కేసుకోవాలని సవాల్ విసిరారు.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం





2లో...

సమీప క్వారీలతో ప్రాజెక్ట్ బీటలు వారుతున్నదా

పటిష్ఠ చర్యలకోసం మాజీ మంత్రి జలగం ఫిర్యాదు

క్రస్ట్ గేట్ల మరమ్మతులు అనివార్యమంటున్న ఇంజనీర్లు

# పెద్ద వాగుకి పేలుళ్ల.. ప్రమాదమున్నదా?



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

మధ్యతరహా సాగునీటి విభాగంకింద నిర్మించబడిన పెదవాగు ప్రాజెక్టు విశిష్టత అందరికీ తెలిసిందే. జలగం.వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 16వేల ఎకరాలను సస్యశ్యామలం చేసేందుకు దీన్ని రూపొందించారు. రాష్ట్రం విడిపోకముందు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అశ్వారావుపేట, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ఈ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరందింది. 1977 సంవత్సరంలో దీనికి నాటి ప్లానింగ్‌కమీషన్ అప్రూవల్ ఇవ్వగా

# మత్తులో తూలుతున్న.. మున్సిపల్ అధికారులు

2 లో..



- వాస్తవాలు తెలిసినా నోరుమెదపని యంత్రాంగం
- నిర్మాణ పనులను అడ్డుకునే ధైర్యం లేదా.?
- నోటీసులు ఇచ్చినా పనులు ఎలా జరుగుతున్నాయ్
- 'వార్త' కథనాలతో బయటికి వస్తున్న 'సంజీవని' బాధితులు
- కలెక్టర్, ఎస్పీ, సీఎస్‌లను కలవనున్న బాధితులు
- మున్సిపల్ అధికారులు భారీగానే ముడుపులు తీసుకున్నారు : కౌన్సిలర్ అనీల్
- మాకు న్యాయం చేయండి సారూ... అంటు వేడుకుంటున్న బాధితులు

**కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త:**

'సంజీవని' చిట్‌ఫండ్ కంపెనీ భవన ప్రస్తుత యజమాని ఇచ్చే లంచం మత్తులో మున్సిపల్ అధికారులు తూలుతున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు... వాస్తవాలు తెలిసినా అధికారులు ఎందుకు నోరు మెదపడం లేదని.. కేవలం ప్లానింగ్ అధికారి చెప్పుచేతల్లో ఉంటూ ఉన్నతాధికారులమని కూడా మర్చిపోయి లంచానికి కక్కుర్తి పడి యాక్షన్ తీసుకోవడానికి భయపడుతున్నారేమో అన్నట్లు అధికారుల తీరు అనిపిస్తోంది... నిర్మాణ పనులను అడ్డుకోవడానికి ఎందుకు వెనకడుగు వేస్తున్నారు... కేవలం ఒక అధికారి చెప్పిన మాటల ప్రకారం పనులను ఆపడానికి కూడా వెళ్లడం లేదంటూ ప్రజల అధికారులను దుయ్యబడుతున్నారు. నిజాలు నిగ్గు తేలుస్తూ 'వార్తా' పత్రికలో వస్తున్న వరుస కథనాలతో బాధితుల్లో మరింత

# జై కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. జులై2న ఖమ్మంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభ జరుగనుంది. ఈ సభలో పొంగులేటి.. రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కొప్పుకోనున్నారు. ఢిల్లీలో పొంగులేటి రాహుల్ గాంధీ, ప్రయాంక గాంధీ, రేణుకా చౌదరి తదితర కాంగ్రెస్ నేతలతో భేటీలు జరుపుతూ బిజీగా గడిపారు. పార్టీలో చేరికపై రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడారు.

తాను పదవి కోసమే అయితే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లబోనని, అవినీతి బీఆర్ఎస్‌ను గద్దె దింపేందుకే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లోకి వెళ్తే తనకు ఇబ్బందులు ఉంటాయని తెలుసనని, ఆల్రెడీ సమస్యలు మొదలయ్యాయి కూడా అని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలితే తన లక్ష్యం నెరవేరదని అన్నారు. తన లక్ష్యం కేసీఆర్‌ను ఇంటికి పంపడమేనని స్పష్టం చేశారు. జులై2న ఖమ్మంలో బీఆర్ఎస్ ఆవిర్భావ సభను మించి బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. జనాలను లెక్కించుకునే బాధ్యత బీఆర్ఎస్ నేతలదేనని



తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించి సోనియమ్మ రుణం తీర్చుకుంటానన్నారు. ప్రజల కోసం, ప్రజల మనోభావాల కోసం ఏ కాంగ్రెస్ పార్టీ అయితే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందో.. ఆ పార్టీకి తెలంగాణ బిడ్డల రుణాన్ని తీర్చడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు. తెలంగాణ బిడ్డలు కోరుకున్నది ఇంకా నెరవేరలేదన్నారు. ప్రజలు, యువత ఏం కోరుకుంటున్నారో పరిశీలించామని తెలిపారు. తెలంగాణ బిడ్డలు ఆత్మగౌరవం కోల్పోయారన్నారు. తనకు పదవులు అక్కర్లేదని, పదవుల కంటే ఆత్మాభిమానమే ముఖ్యమని స్పష్టం చేశారు.

తాను రాష్ట్రంలో పరిస్థితులపై సర్వే చేయించానని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు అంతా ఒక వైపే కేంద్రీకృతమై ఉందన్నారు. ఓ దశలో కొత్తగా ప్రాంతీయ పార్టీ పెట్టాలన్నా ఆలోచన కూడా వచ్చిందని తెలిపారు. రాజకీయ పార్టీ ఏర్పాటుపై అభిప్రాయ సేకరణ కూడా జరిపించామన్నారు. కొత్త పార్టీతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలదని భావించామని తెలిపారు. అయితే కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ గ్రాఫ్





పెరిగిందన్నారు. అదే సమయంలో తెలంగాణలో బీజేపీ పరిస్థితి దిగజారుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే, కాంగ్రెస్ వైపు అడుగులు వేశానన్నారు. జులై 2న రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్‌వి ఆచరణకు సాధ్యం కాని హామీలని విమర్శించారు. మాయమాటలు చెప్పడంలో కేసీఆర్ సిద్ధహస్తుడన్నారు. ఆ విధంగా మాయమాటలు చెప్పలేకే గతంలో కాంగ్రెస్ ఓటమి పాలైందని తెలిపారు. ఎన్నికలు వచ్చాయంటే కేసీఆర్ కొత్త స్కీములు తెరైకి తెస్తారని, మూడో సారి కూడా గారడీ మాటలతో సీఎం కావాలని కేసీఆర్ కోరుకుంటున్నారని విమర్శించారు.

# పెదవాగుకి పేలుళ్ల ప్రమాదమున్నదా ?

(మొదటి పేజీ తరువాయి..)

వారి తండ్రి వెంగళరావు హయాంలో ఈ నిర్మాణం జరిగినందున.,ఈ కుటుంబానికి దీనిపై ప్రత్యేక శ్రద్ధ ఉంటుంది. అంతేకాదు వీరిపేరు చెబితేచాలు ఈ రిజర్వాయర్ ఆయకట్టంతా హారతులు పట్టడం కూడా చాలామంది సీనియ ర్లకు తెలిసిన విషయమే. ఈ క్రమంలోనే ప్రాజెక్టు మీద మమకారంతో జలగం దీన్ని చూడ్డానికి వచ్చినప్పుడు కొన్ని ఆసక్తికర అంశాలు వెలుగు లోకి వచ్చాయి. డ్యామ్ ప్రధాన భాగం ( క్రస్ట్‌గేట్లపోర్షన్) లో కొన్ని పగుళ్లను గుర్తించారు. కొందరు రైతులు ఈ డ్యామేజ్‌పై కొన్ని అనుమా నాలు వ్యక్తం చేశారు. దీనికి ఉత్తర వైపుగా ఒక క్వారీ ఉన్నదని, నిత్యం ఇందులో భారీ పేలుళ్ళు నిర్వహిస్తారని, ఆ కారణంగా నేలలో ప్రకంపనలు చెలరేగి ఈ ప్రాజెక్టుకి కూడా ముప్పు వాటిల్లుతున్నదంటూ ఆ రైతు ప్రముఖులు జలగం దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయన దీనిపై తీవ్రంగా స్పందించారు. ఒకవేళ ఇదే నిజమైతే పదిమందికి అన్నంపెట్టే సాగునీటి వనరు ధ్వంసమై పోతుందని ఆందోళన చెంది., సంబంధిత ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. మైనింగ్-రెవెన్యూ విభాగాలను కదిలించారు. తక్షణం పరిశీలించాలని కోరారు. ఇంకేముంది ఆయన ఫోన్‌కాల్ మామూలుగా ఉంటుందా ? పరుగులు పెట్టారు. ఆ క్వారీలో పేలుళ్ళు జరుగు తున్నాయా లేదా అనే దానిపై రెవెన్యూ ఆరాతీసింది. మైనింగ్ ఉన్నతాధికారులు కూడా విచారణ మొదలెట్టారు. ప్రాజెక్ట్ ప్రధాన భాగపు పగుళ్ళకు నిజంగా క్వారీ పేలుళ్ళు కారణమా కాదా ? అనేది ఇప్పటికిప్పుడు నిర్ధారించే అంశం కాదు. దానికి ప్రత్యేక నిపుణుల విచారణ జరగాలి. ఇదిలా ఉంటే ఈ క్వారీలో పేలుళ్ళు ఆపేసి ఏణ్ణార్థం దాటింది కూడా. అందువల్ల ఇది కారణం కాదేమో అనే వాదన ఒకటుంటే..,లేదు లేదు.,అంతకుముందు ఐదారేళ్ళపాటు నిరంతరం బ్లాస్టింగ్స్ జరిగాయని దాని ప్రభావం గానే పెదవాగు ప్రాజెక్ట్‌కి ముప్పు వాటిల్లు తున్నదని వాదించేవాళ్ళు మరికొందరు న్నారు. పేలుళ్ళ ప్రాంతానికి-ప్రాజెక్టుకు మధ్యన కిలోమీటర్‌కి పైగా దూరమున్నది. ఇంత దూర మున్నప్పుడు భూమిలో ప్రకంపనలు క్రస్ట్‌గేట్ల భాగాన్ని దెబ్బతీస్తాయా అనేది కూడా ఇక్కడ ప్రధాన చర్చనీయాంశమవుతున్నది. ఈ విష యంలో ఖచ్చితంగా శాస్త్రీయ నిర్ధారణ తక్ష ణం జరగాలి. ఎందుకంటే ఈ రిజర్వాయర్‌కి పడమ టి దిక్కున మళ్ళీ మరో వెంచర్ మొదలు కాబోతున్నది. అందువల్ల సర్కార్ చాలా వేగంగా స్పందించి ఇందులోని మర్మాన్ని బయటపెట్టాలి. లేకపోతే ఇంత ప్రాధాన్యత గల ఇరిగేషన్ ప్రాజెక్ట్ మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. ఈ కొత్త వెంచర్‌లు వాటి ప్రస్తుత భారీ ఏర్పాట్లపై ప్రభాతవార్త ప్రత్యేక కథనాలు అందిస్తుంది.

### పేలుళ్లకు ప్రాజెక్ట్‌కి సంబంధం లేదు : ఇరిగేషన్ డిఈఈ

దీనిపై అశ్వారావుపేట ఇరిగేషన్ డిఈఈ కృష్ణ అభిప్రాయం కోరగా.,పేలుళ్ళ కారణంగా ప్రాజెక్ట్ దెబ్బతింటుందనే వాదన సరికాదన్నారు. క్రస్ట్ గేట్ల విషయంలో వీటి అమరికలు జరిగి 40 ఏళ్ళు దాటిపోయిన కారణంగా మాత్రమే "రస్ట్" పేరుకుపోయి లీకులు సంభవిస్తున్నాయని, ఈ మరమ్మతులకు సాధ్యమైనంతలో నిధులు సమకూర్చుకుంటున్నామని ఆయన చెప్పారు. ఐతే ఇక్కడ ఆలోచించాల్సిన అంశం ఒకటుంది. ఇరిగేషన్ ఇంజనీర్‌గా ఆయన తన అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఆయనకున్నది. దాన్ని ఎవరూ కాదనడంలేదు. కాకపోతే సాక్షాత్తూ ఒక మాజీ మంత్రి అందునా ఇరిగేషన్ విభాగంలో అపార అనుభవమున్న జలగం ప్రసాదరావు లాంటి వారి సమక్షంలోనే ఇలాంటి అనుమానాలు రేకెత్తడం, దానిపై ఆయన స్పందించడం వంటి ప్రధాన ఘట్టాలు జరిగాయి. కాబట్టి క్రస్ట్‌గేట్ల పోర్షన్ దెబ్బతినడానికి పేలుళ్ళు కారణమా కాదా అనే నిర్ధారణ శాస్త్రీయంగా నిర్వహిస్తేనే మంచిదనే అభిప్రాయాలు ఆయకట్టు రైతులనుంచి వ్యక్తమవుతున్నాయి.

# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు 100 శాతం చేరేలా హెచ్‌ఎంలు బాధ్యత వహించాలి

**-ఏపీవో, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్**

**భద్రాచలం ప్రభాతవార్త:**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులు పాతవారు వెళ్ళిపోయి కొత్తవారి పిల్లల చేరిక 100శాతం ఉండేలా సంబంధిత హెచ్‌ఎంలు బాధ్యత వహించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం పిఎంఆర్‌సిలోని సమావేశం మందిరంలో భద్రాచలం ఏటిడిఓ పరిధిలోని పీఎంహెచ్‌ఓ వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ ఆదేశానుసారం ప్రతి ఆశ్రమ పాఠశాలలో, పీఎంహెచ్ హాస్టల్లో పాత విద్యార్థులు వెళ్లిపోయిన తిరిగి కొత్తవారిని చేర్చుకునే ప్రక్రియ 100%గా ఉండేలా చూడాలని, సంబంధిత హెచ్‌ఎంలు వారికి ఇచ్చిన ప్రగతిని సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. పదో తరగతిలో పాస్ అయినా విద్యార్థులు ఏ కాలేజీలో జాయిన్ అయ్యారో వాటిని సంబంధించిన వివరాలు సేకరించి ప్రతిపాదనలు తనకు సమర్పించాలని, అలాగే పాఠశాలలో పనిచేయుచున్న స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు, సిఆర్‌టిలు క్యాడర్ల వారిగా జాబితా తయరు చేయాలని, విద్యార్థిని, విద్యార్థులకు టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ మొదటి విడత, రెండో విడత పంపిణీకి సంబంధించిన వివరాల నివేదికలు సమర్పించాలని, ఉపాధ్యాయులు లేని చోట దత్తత ఉపాధ్యాయులను తీసుకోవడం జరిగిందని వారికి సంబంధించిన రిజిస్టర్లు నిర్వహిస్తున్నది లేనిది సంబంధిత



హెచ్‌ఎంలు పరిశీలించాలని, ప్రతి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఆగస్టు 10 లోగా రెండు జతల యూనిఫాంలు తప్పనిసరిగా పిల్లల వద్ద ఉండాలని, ముఖ్యంగా ఆడపిల్లల ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్క విద్యార్థిని యొక్క ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు రిజిస్టర్లు పొందుపరచాలని అన్నారు. ప్రతి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయడానికి మెడికల్ క్యాంపులు నిర్వహనకు సంబంధించిన ప్రతిపాదనలు సంబంధిత ఏటీడీఓలు నివేదికలు తయారు చేయాలని, జూలై 10వ తేదీ నుండి మరల వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రోగ్రాం ప్రారంభించు కోవడానికి ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ నిశ్చయించినందున దానికి సంబంధించిన ప్రతిపాదనలు సంబంధిత ఏసీఎంఓ రూపొందించాలని అన్నారు. ఏటీడీఓ పరిధిలోని గ్రామాలలో ఏ కులం వారైనా, పేదవారైనా, కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు, దివ్యాంగులు చెవిటి, మూగ పిల్లలు ఉంటే భద్రాచలంలోని వికాసం పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని తీసుకువచ్చి పాఠశాలలో చేర్పించాలని అన్నారు. గిరిజన విద్యార్థుల వారి భవిష్యత్తు కొరకు మనం పని చేస్తున్నామని, అందరం కలిసికట్టుగా ఉండి వారి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమణయ్య, భద్రాచలం ఏటీడీఏ నరసింహారావు, జిసిడిఓ అలివేలు మంగతాయారు, నారాయణ, వివిధ పాఠశాలలకు సంబంధించిన వార్డెన్లు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

# మత్తులో తూలుతున్న మున్సిపల్ అధికారులు

(మొదటి పేజీ తరువాయి..)

ధైర్యం వచ్చింది... అందుకే ఇన్ని రోజులు ఎవరి బెదిరింపులకు భయపడ్డారో... లేదా తమకు ఇక న్యాయం జరగదని ఆశలు వదులుకున్నారో కానీ 'వార్తా' కథనాలతో ఒక్కొక్కరుగా బయటికి వస్తున్నారు.. ఇక తమకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందనే నమ్మకంతోనే ముందడుగు వేస్తున్నట్లు వారు చెప్తున్నారు.

ప్రజలు రూపాయి రూపాయి కూడబెట్టి దాచుకున్న డబ్బులను చిట్‌పండ్‌లో పెట్టి తమ అవసరాలకు చిట్టీలు ఎత్తుకొని వాడుకుందామని అనుకున్న నిరుపేదల జీవితాల్లో కన్నీళ్లే మిగిల్చింది సంజీవని చిట్‌ఫండ్ కంపెనీ. అయితే ఆ కంపెనీకి సంబంధించిన భవనం ఉండటంతో బాధితులు కొంత ఊరట చెందారు. ఆభవనం ద్వారా అయినా తమకు ఎలాగోలా డబ్బులు వచ్చేస్తాయనుకొని అనుకుంటున్న వారికి మరో ఎదురుదెబ్బ తగులుతోంది. సంజీవని చిట్‌ఫండ్ భవనం వేరొకరి చేతిలోకి వెళ్లిపోయింది... దాన్ని సదరు యజమానుడు రూపురేఖలు మార్చేసి బహుళ అంతస్తు నిర్మాణం చేపడుతున్నాయి. అసలు ఆ భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకపోయినా యధేచ్ఛగా పనులు కొనసాగుతున్నాయి. తూతూ మంత్రంగా అధికారులు నోటీసులు ఇస్తూ.. మరలా రెండు మూడు రోజుల్లో నిర్మాణ పనులు చేపట్టడం షరా మామూలే అయిపోయిందని, అధికారులు భారీగానే ముడుపులు తీసుకొని బ్యాక్‌బోన్‌గా ఉంటూ ఈ పనులు చేయిస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. పత్రికల్లో వచ్చే కథనాలను చూసినప్పుడు, ఎవరైనా వెళ్లి ఫిర్యాదు చేసినప్పుడు కిందిస్థాయి సిబ్బందిని పంపించి ఆ రోజు మట్టుకే పనులు ఆపివేయించి ఆ తర్వాత పనులు చేసుకోండని చెప్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇన్ని రోజులు ఆ భవనం ఉందిలే.. తాము కట్టిన డబ్బులు తమకు ఎలాగైనా వచ్చేస్తాయిలే అనుకుంటున్న వారికి ఆ ఆశ కూడా లేకపోవడంతో బాధితులంతా ఒక టీమ్‌గా ఏర్పడేందుకు ముందుకొస్తున్నారు. ఒక గ్రూప్‌గా ఏర్పడి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో పాటు చీఫ్ సెక్రటరీని సైతం కలిసి తమ గోడును వెళ్లబోసుకొని తమకు ఎలాగైనా న్యాయం జరిగేంత వరకు పోరాడతామంటూ చెప్తున్నారు. ఇన్నిరోజులు తమ పక్షాన పోరాడే వారు ఎవరూ లేరని, ఇక నుంచి 'వార్తా' పత్రిక తమకు ధైర్యాన్ని ఇచ్చిందని, ఖచ్చితంగా తమకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామంటూ చెప్తున్నారు.

### – నిర్మాణ పనులను అడ్డుకునే ధైర్యం లేదా.?

ఇదేదో మారుమూల ప్రాంతంలో... లేదా వాహనాలు కూడా వెళ్లలేని గల్లీలో జరిగే నిర్మాణ పనులు కావు... ఎందుకంటే నడిరోడ్డు పక్కన... నిత్యం రద్దీగా ఉండే రోడ్డును ఆనుకొని జరుగుతున్న నిర్మాణ పనులు అవి... హెడ్డాఫీస్ నుంచి కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆస్పత్రికి వెళ్లే రహదారిలో జరుగుతున్న సంజీవని చిట్‌పండ్ కంపెనీ భవన నిర్మాణ పనులను అడ్డుకునేందుకు అధికారులు ఎందుకు ధైర్యం చేయడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంటే సదరు భవన యజమానుల నుంచి లక్షల్లో భారీగానే ముడుపులు తీసుకొని నోరు మెదపడం లేదంటూ ఆరోపణలు చేస్తున్నారు. అందుకేనే కాబోలు నిర్మాణ పనులు అడ్డుకోవాలంటే ముందడుగు వేయలేకపోతున్నారంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు.

### – 'వార్తా' కథనాలతో బయటికి వస్తున్న 'సంజీవని' బాధితులు

'ప్రభాతవార్తా' దినపత్రిక ఇప్పుడు ప్రజల గుండెచప్పుడులా మారుతోంది... వాస్తవాలను బయటికి తీసి అధికారుల కళ్లు తెరిపించేందుకు... బాధితులకు న్యాయం జరిగేంత వరకు వారి పక్షాన ఉండి పోరాటాలు చేస్తుందనడానికి ప్రస్తుతం 'సంజీవని' బాధితులు బయటికి రావడమే అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇన్ని రోజులు ఒక్కరు కూడా తాము బాధితులమని చెప్పుకోని వారు తాజాగా ప్రచురితమవుతున్న వరుస కథనాలతో బాధితులు ముందుకొచ్చి మరీ తమకు న్యాయం చేయాలంటూ పత్రికను ఆశ్రయిస్తున్నారు. తమకు ఇప్పటికైనా ఖచ్చితంగా న్యాయం జరుగుతుందంటూ ధైర్యంగా చెప్పుకుంటున్నారు.

### – ఉన్నతాధికారులను కలుస్తాం.. వార్తా కథనంతోనే బయటికి వస్తున్నాం :

**అబ్దుల్ రజాక్, బాధితుడు**

సంజీవని చిట్‌పండ్‌లో మా నాన్న అబ్దుల్ సత్తార్ చిట్టీ వేశారు. మా నాన్నగారు చనిపోయి చాలా సంవత్సరాలు అయింది. కట్టిన డబ్బులు మాకు రిటన్ కూడా రాలేదు. కంపెనీని మూసివేసి వెళ్లిపోయినప్పుడు చాలా బాధపడ్డాం. మా డబ్బులు ఎలా వస్తాయని ఆందోళన చేశాం. కానీ ఎవరు పట్టించుకోలేదు. కూలీనాలీ చేసుకొని జీవించే వాళ్లం. పొద్దున్నే లేచి పనికి వెళ్లిపోతున్నాం. ఇక దాని గురించి పట్టించుకోవడం లేదు. ఎందుకంటే మా గోడు వినే వాళ్లు ఎవరు లేరని అనుకున్నాం. అయితే వార్తా కథనంలో వస్తున్న కథనాలను బట్టి బిల్డింగ్ పనులు మళ్లీ జరుగుతున్నాయని తెలిసింది. బాధితులంతా ఒక గ్రూప్‌గా ఏర్పడి ఉన్నతాధికారులను కలిసి మా గోడును వెళ్లబోసుకుంటాం.

### – అధికారులకు చిత్తశుద్ధి లేదు... నామ మాత్రంగానే నోటీసులు ఇస్తున్నారు :

**కౌన్సిలర్ తలుగు అనీల్, 5వ వార్డు**

మున్సిపాలిటీ పరిధిలోని ప్యూన్ బస్తీలో 20 నుంచి 30 మంది వరకు బాధితులు ఉంటారు. ఒక్కొక్కరు రూ.2 నుంచి రూ.3 లక్షల వరకు చిట్టీలు వేశారు. ఆ బిల్డింగ్‌పైనే ఆశలు పెట్టుకున్నారు. దాన్ని అమ్మితే తాము కట్టిన డబ్బులు అలాగైనా వస్తాయని ఆశయపడ్డారు. కానీ ఎవరో తెలియదు... తాము కొనుగోలు చేశాము, మాకు అస్సలు సంబంధం లేదంటూ వారు నిర్మాణ పనులు చేస్తున్నారు. పనులను అడ్డుకున్నా పట్టించుకోవడం లేదు. ఒక మున్సిపల్ కౌన్సిలర్‌గా నేను వెళ్లి చెప్పినా కూడా పట్టించుకోవడం లేదు. నామ మాత్రంగానే నోటీసులు ఇచ్చినట్లు యాక్షన్ చేస్తున్నారు తప్ప చిత్తశుద్ధిగా అయితే పనులు చేయడం లేదు. బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు వ్యవహరించడం లేదు. వారి స్వలాభం తప్ప మున్సిపాలిటీకి ఎలాంటి లాభం లేకుండా చేస్తున్నారు. ఖచ్చితంగా పెద్ద మొత్తంలోనే లంచం తీసుకుంటున్నారు. మొత్తం మున్సిపాలిటీలో ఉన్న అధికారులందరికీ భారీగానే లంచాలు ముట్టాయి. మూలలో ఉన్న బిల్డింగ్ కూడా కాదు. మున్సిపల్ ఆఫీస్‌కు అర కిలోమీటర్ దూరంలో నిర్మాణం జరిగే బిల్డింగ్ ఇది. అధికారుల తీరు ఇలా ఉంది.

# జాఫర్ మృతికి పలువురు నివాళులు





తల్లాడ, జూన్ 26, ప్రభాతవార్త

టైలర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎండి. జాఫర్ (బాబు) సోమవారం తెల్లవారు జామున మృతిచెందారు. గత వారం రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. ఈయనకు భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన మరణంతో విషాదం నెలకొంది.

**ఎమ్మెల్యే, నున్నా, తిరుమలరావు సంతాపం.....**

జాఫర్ మరణ వార్త తెలియగానే స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు జాఫర్ పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మరణానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నల్లమోతు తిరుమలరావు, డాక్టర్ మట్టా రాగమయి, సిపిఎం సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, జక్కంపూడి కృష్ణమూర్తి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దుండేటి వీరారెడ్డి, ఎంపిపి దొడ్డా శ్రీను, సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రేజర్ల సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్‌రావు, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, ఎర్రి నరసింహారావు, దగ్గుల రఘుపతిరెడ్డి, కాపా సుధాకర్, అయినాల రామలింగేశ్వరరావు, షేక్ లాల్‌మియా, సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, పొన్నం కృష్ణయ్య, సూదా వెంకట నర్సయ్య, దగ్గుల నాగిరెడ్డి, మోదుగు ఆశీర్వాదం, దగ్గుల శ్రీనివాసరెడ్డి, దారా శ్రీనివాసరావు, కర్నాటి లక్ష్మారెడ్డి, గుంటుపల్లి వెంకటయ్య, చల్లా నాగేశ్వరరావు, మువ్వా మురళీధరరావు, కేతినేని చలపతి, కాపా రామారావు, కటికి కిరణ్, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, షేక్ మస్తాన్, షేక్ నన్నేసాహెబ్, పులి కృష్ణయ్య, ప్రముఖ వ్యాపారి ఎండి. పాషా, కోడూరి వీరకృష్ణ, చంద్రుగొండ వాహెద్, సురేందర్‌రెడ్డి, గోగుల నారాయణరావు,యోగేష్, చల్లా నాగులు, హనుమంతురావు, వార్డు మెంబర్ శ్రీనివాసరెడ్డి, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, జీవీఆర్, తుటారి వెంకటి, తేళ్ళూరి రఘు, మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ ఎండి. యాకూబ్‌అలీ, చల్లారి వెంకటేశ్వర్లు, సంగసాని బాబు, గుడిపల్లి వెంకటేశ్వర్లు , నంబూరి మోహన్‌రావు, , రేగళ్ల పుల్లారెడ్డి, షేక్ లాల్‌మియా , కేతినేని వీరయ్య తదితరులు నివాళులర్పించారు.

అధికారుల నివాళులు...

జాఫర్ మరణ వార్త తెలియగానే కోదాడి డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ ఎండి. నిరంజన్, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, మండల వైద్యాధికారులు డాక్టర్ రత్న మనోహర్, డాక్టర్ అల్తాఫ్, సిహెచ్ఓ జి. భాస్కర్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, ఏఓ యండి. తాజుద్దీన్, ఏఈఓ గురుమూర్తి, ఏపిఓ కోటయ్య, ఈసీ షేక్ నజీర్, గిర్దావర్ శ్రీనివాసాచారి, ఎఎస్ఓ తిరుపతి రావులతో పాటు పలువురు జర్నలిస్ట్‌లు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

## నేరాలు-దారుణాలు

### కబ్జాస్థలాన్ని విడిపించి న్యాయం చేయండి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త

జిల్లాలోని గార్ల మండలకేంద్రానికి చెందిన బాడిస లక్ష్మి తన భూమిని ప్రభుత్వ ఉపాధ్యాయుడైన అజ్మీర మంగిలాల్ కబ్జాచేసి ఇల్లు కట్టుకున్నాడని ఆరోపించారు. సోమవారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కుమ్మరిసంఘం నాయకులతో కలసి నిరసన చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గార్లమండలకేంద్రంలో కొంత స్థలాన్ని కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకోగా వాస్తురిత్యా కొంత స్థలం మిగులగా అట్టి స్థలాన్ని అజ్మీర మంగిలాల్ అనే ప్రభుత్వ ఉద్యోగి తప్పుడు పత్రాలు సృష్టించి ధౌర్జన్యంగా కబ్జాచేసి ఇల్లు నిర్మించుకున్నాడని ఇదేంటని ప్రశ్నిస్తే అతని భార్యతో కలసి తనపై దాడిచేశారని, తన ఇంట్లోని టైల్స్‌ని ధ్వంసం చేశారని తెలిపారు. ఎదురు తిరిగితే ఎస్టీ కేసు పెట్టి జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు కూడా చేయడం జరిగిందని, సొంత ఇంటిని కూడా లాక్కోవాలని ప్రయత్నాలు చేస్తున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కుమ్మరసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నిదానపల్లి బాలకృష్ణ మాట్లాడుతూ.. బాధితులైన లక్ష్మి దంపతులకు రెవిన్యూ అధికారులు న్యాయం చేయాలని, కుమ్మర సామాజిక వర్గ ప్రజలపై దౌర్జన్యానికి దిగితే సహించేది లేదని బాదితులకు న్యాయం జరుగకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# ఇంతకీ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ?

**పొంగులేటి చేరికతో ప్రతిష్టంభన పతాక స్థాయికి**

**మల్లగుల్లాలు పడుతున్న ఆశావహులు**

అశ్వారావుపేట-ప్రభాతవార్త


అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గంగా అవతరించిన తరువాత కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేయడం రాబోయే ఎన్నికలకు ఇది రెండోసారి అవుతుంది. 2009 లో తొలిసారిగా వగ్గెల మిత్రసేనను పార్టీ నిలబెట్టి పోరాడింది. తర్వాత 20014 లో వైఎస్ఆర్‌సిపి ఉన్నందున, అలానే 2018లో పొత్తుల్లో టిడిపికి వదిలేయడం మూలానా.,కాంగ్రెస్ కి నష్టమే జరిగింది. ఇదిగో మళ్ళీ ఇన్నేళ్ళకు ఒక్కరిగా బరిలో దిగబోతున్నారే పార్టీ వారు. ఇప్పటిదాకా ఉన్న పరిస్థితుల ప్రకారం విశ్లేషించినప్పుడు మాత్రమే ఈ ప్రస్తావన. చివరి నిముషంలో ఏదైనా జరగచ్చు. సరే ప్రస్తుతానికైతే ఒంటరిగానే అనే వాతావరణం ఉన్నది కాబట్టి ఒక్కసారి ఈ నియోజకవర్గ కాంగ్రెస్ స్థితిగతుల్ని గమనిద్దాం. నిజాయితీగా మాట్లాడుకోవాలంటే పార్టీ ఓడినా గెలిచినా పొత్తుల్లో ఇతరులకు పోయినా.,ఎలాంటి కష్టకాలంలోనైనా కాంగ్రెస్‌ని నిలబెట్టుకుంటూ వస్తున్న వారు ఉన్నారు. అందులో ప్రధానంగా చూసుకుంటే సున్నం నాగమణి, కారం శ్రీరాములు, దంజునాయక్, వగ్గెల పూజ వంటి వారు శక్తివంచన లేకుండా శ్రమిస్తున్నారు. పార్టీ టికెట్‌ని ఆశిస్తున్నారు. ఎప్పటినుంచో ఇదే పార్టీని నమ్ముకుని ఉన్నారుకాబట్టి వీరిది న్యాయమైన కోరికే. కాదని అనడానికి ఎవ్వరికీ హక్కు లేదు. ఐతే ఇంతలో ఓ మార్పు. మాజీ ఎంఎల్ఏ తాటి.వెంకటేశ్వర్లు బిఆర్ఎస్‌ని వదిలి కాంగ్రెస్‌లో చేరారు. ఆరోజునుంచీ టికెట్ ఈయనకే అంటూ ప్రచారం. నేరుగా రేవంత్‌రెడ్డే హామీ ఇచ్చారని కూడా చెప్పుకోవడం మొదలయింది. ఆ మేరకు నియోజకవర్గంలో ఆయన కృషి మొదలెట్టారు. దీంతో అంతకుముందునుంచీ ఉన్న ఆశావహులకీ ఈ కొత్త అభ్యర్థికి మధ్యన సందిగ్ధత మొదలయింది. కోల్డ్‌వార్ అని చెప్పకతప్పదు. నిన్నికాక మొన్న వచ్చిన వారిని ఎలా అందలం ఎక్కిస్తారనే తిరుగుబాట్లూ ఉండనే ఉంటాయి అవి సహజం.

ఇదిలా కొనసాగుతుండగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా జాయినైపోయారు. అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి ఆయన తన ప్రతినిధిగా, అభ్యర్థిగా జారె.ఆదేనారాయణని ఏనాడో ప్రకటించేశారు. దీంతో రాజకీయం రసకందాయంలో పడింది. ఒకే ఒరలో ఎన్నికత్తులో ? మరి ఈ పరిస్థితుల్లో టికెట్ ఎవరికనే మీమాంశ మొదలయింది. నాగమణికా ? తాటికా ? దంజూకా ? పూజకా ? కొత్తగా వచ్చిన జారెకా ?ఈ ప్రశ్నలు ఇప్పుడు క్యాడర్‌ని ఉక్కిరిబిక్కిరి చేసేస్తున్నాయి. పొంగులేటికి అధిష్ఠానం మాట ఇచ్చేస్తే జారెకి లైన్ క్లియర్ అయినట్లే అనే అభిప్రాయాలున్నాయి. మరి ఇంతకాలం పార్టీని అంటిపెట్టుకుని ఉన్న వారి సంగతేంటనేది ఇక్కడ ప్రధానం. వీరందరినీ కూర్చోబెట్టి రాజీఫార్ములా అనుసరిస్తారని, ఎవరికి చెప్పేది వాళ్ళకి చెప్పడం అపారఅనుభవమున్న కాంగ్రెస్‌కి కొట్టిన పిండే కదా అని కూడా అనుకుంటున్నారు. పిల్లిపోరు పిల్లిపోరు పిట్ట తీర్చినట్లుగా వీరెవరికీ కాకుండా పొరుగు నియోజకవర్గంనుంచి వేరొకరెవరినైనా తెచ్చి పెడతారా అనే చర్చా సాగుతున్నది. ఈ దశలో తెల్లం వెంకటరావు పేరు కూడా వినిపించింది. ఇదంతా కేవలం నిరాధారమైన ఉహాగానాలు మాత్రమే. ఒకటి మాత్రం వాస్తవం. అభ్యర్థి ప్రకటన ఆషామాషీగా ఉండదని, శాస్త్రీయంగా సర్వేల ద్వారా ధృవీకరించుకున్న తరువాతే నిర్ధారిస్తారని కూడా అంటున్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ బిఆర్ఎస్‌ని గెలవనీయకుండా ఉండేందుకు అవసరమైన సమస్త అవకాశాల్నీ అందిపుచ్చుకుంటామని పార్టీ చెబుతున్నది. ఈ పర్యవసానాలను అధికార పార్టీ నిశితంగా గమనిస్తున్నది. అసమ్మతి రేగితే తనకు అనుకూలంగా మలచుకునేందుకు కాచుక్కూర్చున్నది.

# ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఈస్థాయికి ఎదిగా

కురవి, జూన్26, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గ ప్రజలను ఓటు అడిగే హక్కు తన ఒక్కడికే ఉందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో కురవి ఎంపిపి గుగులోతుపద్మావతిరవినాయక్ అధ్యక్షతన జరిగిన కురవి మండలకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో డోర్నకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండాను ఎగురవేసేందుకు మండలంలోని అన్నిగ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్



చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లిన నా ఒక్కడికే ఓటు అడిగే హక్కు ఉందని అన్నారు. సొంతపార్టీలోనే ప్రతిపక్షం ఉందని ఎన్నో వ్యయ ప్రయాసాలకొర్చి ఎందరినో ఎదుర్కొని ధైర్యంతో నిలబడ్డానన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను మరోసారి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి ఉమ పిచ్చి రెడ్డి, దొడ్డ గొవర్ధన్‌రెడ్డి, గార్లపటి వెంకట్‌రెడ్డి, నూతక్కి పద్మానర్సింహారావు, చిన్నంభాస్కర్, నాగిరెడ్డి, బుక్క వీరన్న పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

మహబూబాబాద్, జూన్26, ప్రభాతవార్త

ప్రజల నుండి స్వీకరించిన ధరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌లో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా గార్లమండలం బాలాజీతండాకు చెందిన సిద్ధబోయిన రాంబాయమ్మ తనకు శేరిపురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 335లో 4.13ఎకరాల భూమిని 1980నుండి తమ ఆదీనంలో ఖాస్తులో ఉన్నామని తెలంగాణ ప్రభుత్వం గిరిజనులకు పట్టాపాస్ పుస్తకాలు పంపిణీ చేసిన లిస్టులో తన ఒక్కరికే పాస్‌బుక్ రాలేదని, తన పేరు లిస్ట్‌లో లేదని విచారంచి తనకు పట్టాపాస్‌పుస్తకం ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ మండలం ఈదులపూసపల్లి గ్రామానికి చెందిన ఎస్‌కె సవేరా డిగ్రీ పూర్తిచేసి ఏఎన్ఎం ట్రైనింగ్ అర్హత కలిగి ఉన్నానని తాను రోజువారి కూలీ పనిచేసుకుంటూ జీవనం గడుపుతున్నానని తనకు నలుగురు పిల్లలు ఉన్నారని ఆర్థికంగా కుటుంబ పోషణ ఇబ్బంది అవుతుందని ఏదైనా ఉపాధి ఇప్పించి ఆదుకోవా లని ధరఖాస్తు చేసుకుంది.




# క్యాన్సర్ బాధితురాలికి 10వ తరగతి బ్యాచ్ ఆర్థిక సహాయం

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలం విజయ కాలనీకి చెందిన మన మిత్రురాలు మీసాల ప్రభావతి 1991 పదో తరగతి బ్యాచ్‌కి సంబంధించిన మిత్రురాలు గత కొంతకాలంగా బ్రెస్ట్ కాన్సర్‌తో బాధపడుతూ ఇప్పటివరకు ఐదు కీమోతెరపిలు కూడా బసవతారకం హాస్పిటల్, హైదరాబాదు నందు చేయడం జరిగింది. తన దగ్గర ఉన్నంతవరకు ఆరోగ్యం కుదుటపడటం కోసం తనకున్న నాలుగు సెంట్లు స్థలమును కూడా అమ్మి ఖర్చు చేయడం జరిగింది. ఇప్పుడు ఆమెకు హైదరాబాదు డాక్టర్లు ఆపరేషన్ చేస్తేనే ఆరోగ్యం కుదుటపడుతుందని తెలిపి, దీనికి 1,50,000 ఖర్చు అవుతుందని తెలియజేశారు. తను ఇప్పుడు చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నది కావున 1991 పదవ తరగతి బ్యాచ్‌ని ఆశ్రయించినందుకుగాను మిత్రులందరికీ



స్పందించి తమకు తోచిన సహాయం వేసి రూ.66,800లను ఆపరేషన్ నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా మిత్రురాలు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు, యనమల హర్షవర్ధన్, బందా రమేష్, పొన్నం రామకృష్ణ, కొంగూరు వెంకటేశ్వర్లు, ఎడారి సత్యనారయణ, వందే త్రిమూర్తులు, ముత్తారం శ్రీనివాసాచారి, గుమ్మల సత్యనారాయణ, దోమల రాజేశ్వరి, ఎడారి జయ, చింతూరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతం నుండి ఎద్దును కాపాడిన గ్రామస్తులు

**-ఎర్త్‌పాయింట్ వద్ద రక్షణ కల్పించాలి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం పరిధిలోని అచ్యుతాపురం గ్రామ శివారులో ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్త్‌పాయింట్ సమీపంలో సోమవారం ఒక ఎద్దు విద్యుత్‌ఘాతానికి గురై కొట్టుకుంటుండగా స్థానికులు గమనించి దుమ్ముగూడెం సబ్ స్టేషన్‌కు సమాచారం అందించారు. దీంతో విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో విద్యుత్‌ఘాతానికి గురై ఎద్దు ప్రాణాలతో బయట పడింది. గత సంవత్సరం నుండి వర్షం కురిసినప్పుడు ఎర్త్ పాయింట్ వద్ద విద్యుత్ షార్టేజ్ అవుతుందని విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తక్షణమే ఎర్త్ పాయింట్ వద్ద రక్షణ కంచెను నిర్మించాలని ఏవీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర పలువురు, గ్రామస్తులు అదికారులను డిమాండ్ చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఉన్న ఎర్త్ పాయింట్ వద్ద వర్షం కురిస్తే విద్యుత్ ప్రవహిస్తుందని, ప్రమాద కరంగా ఉన్న ఎర్త్ పాయింట్ వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## బండారుగూడెం పాఠశాలలో ఘనంగా పఠనోత్సవం

**-విద్యార్థులతో పాఠ్యంశాలను చదివించిన ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పఠనోత్సవ కార్యక్రమాన్ని దుమ్ముగూడెం మండల పరిధిలోని బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు పలు పాఠశాలల్లో సోమవారం నిర్వహించారు. బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం.బెక్కంటి శ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులచే పాఠ్యపుస్తకాలను చదివించే కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు ధారలంగా చదవడాన్ని ఒక అలవాటుగా చేసుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనిలో భాగంగా ఈ నెల 26 నుండి 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని పాఠశాల హెచ్.ఎం.బెక్కంటి శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి రోజు తరగతిలో పుస్తకపఠనం కోసం ఒక పిరియడ్‌ను కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ.వీ.సీతారాం, టీ.వంశీమోహన్, ఎం.సరోజిని, జీ.రవి, ఆయా తిరుపతమ్మ, పలువురు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## గౌరవరం బస్సు పునఃప్రారంభం

**-విద్యార్థులు, రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధుల మొర ఆలకించిన ఆర్టీసీ అధికారులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




విద్యార్థుల సౌకర్యం కోసం భద్రాచలం డిపో నుండి దుమ్ముగూడెం మండలం గౌరవరం, పైడిగూడెం బస్సు సర్వీసును భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ రామారావు బస్సు సర్వీసును పునఃప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం విద్యాసంవత్సరం ప్రారంభమై పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు గౌరవరం బస్సు సర్వీసు లేక ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులపై విద్యార్థులు రాజకీయ పార్టీ నాయకులు, ప్రాతినిధులు, పలు పత్రికల ద్వారా భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్‌కు విజ్ఞప్తులు చేశారు. దీనికి స్పందించిన భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ రామారావు గౌరవరం బస్సును సోమవారం నుండి పునఃప్రారంభించారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం ప్రకటించారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాకకు గుంటూరు సమావేశంలో 20 అవార్డులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

స్థానిక ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక వారి సేవలను గుర్తించిన రోటరీ డిస్ట్రిక్ట్ 3150, ఆదివారం గుంటూరులో ఏర్పాటు చేసిన రోటరీ డిస్టిక్ అవార్డ్స్‌లో పలు అవార్డులను రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర అధ్యక్షులు టిఎస్ భాస్కరరావు, కార్యదర్శి డాక్టర్ విజయ్‌కుమార్, రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ రాజశేఖర్ తాల్ల చేతులమీదుగా అవార్డులను అందుకున్నారు. నెంబర్ 1 క్లబ్ ఇన్ ఎకనామిక్ అండ్ కమ్యూనిటీ డెవలప్మెంట్, నెంబర్-1 తెలంగాణ లార్జ్ క్లబ్ ఫర్ ఎన్విరాన్మెంట్, తెలంగాణ లార్జ్ క్లబ్ సర్వీస్ ప్రాజెక్ట్, స్పెషల్ రికగ్నిషన్ ఫర్ గోదావరి ఫ్లడ్ రిలీఫన ఆక్టివిటీ, స్పెషల్ రికగ్నిషన్ ఫర్ హ్యాపీ స్కూల్, నెంబర్ 2 రీజియన్ డిజి విజిట్ మొత్తం 7 అవార్డులను, 13 వేరు వేరు కేటగిరీలలో అత్యుత్తమ సేవ సర్టిఫికేట్లను అందుకున్నట్లు రోటరీ క్లబ్ కార్యదర్శి డాకటర్ విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సత్యనారాయణ, మురళికృష్ణ,న ప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మహాజన్ సంపర్క్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజేపీ నేతల విస్తృత ప్రచారం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

మహాజన్ సంపర్క్‌లో భాగంగా 5వ రోజు భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏఎంసీ కాలనీ, కేసిఆర్ కాలనీలో గల 165,166,167,168 పోలింగ్ బూత్‌లలోని ప్రతి ఇంటికి వెళ్ళి కేంద్రంలోని ప్రధాన మోడీ 9 సంవత్సరాల పరిపాలన పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. అదేవిధంగా 9090902024 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి ప్రధానికి మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ములిశెట్టి నిఖిల్, యువ మోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, ఓ.సాయి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి,కొంజర్ల ముక్తేశ్వరరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గొర్రుముచ్చు జయరాజు, మండల కార్యదర్శి కాసాని శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆగునూరి రాంబాబు, శ్రీను, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ 3150 సభ్యులకు విశిష్ట సేవా పురస్కారాలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



గుంటూరులో జరిగిన రోటరీ క్లబ్ 3150 వార్షిక సమావేశంలో భద్రాచలం రోటరీ చేసిన సేవలను అనేక అవార్డు లభించాయి. ఈ సందర్భంగా భద్రాచలం రోటరీ క్లబ్ అధ్యక్షులు వీసం వసంతరావు, కార్యదర్శి రమేష్‌తో పాటు 20 మంది సభ్యులు గుంటూరు వెళ్ళగా రోటరీ డిస్ట్రిక్ట్ కమిటీ సభ్యులు పలివెల రవికుమార్ ప్రత్యేకమైన కమ్యూనికేషన్ అవార్డు, సహాయ గవర్నర్ భూషణరావుకు సేవలకు ప్రశంసాపత్రంలను అందుకున్నారు. దీంతో భద్రాచలం పట్టణంలోని పలువురు ప్రముఖులు, రోటరీ క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.

## నేడు మంచినీటి సరఫరాలో అంతరాయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో త్రాగునీటి సరఫరా 12 ఎంఎల్‌డీ నీటి శుద్ధి కేంద్రం శుభ్రపరుస్తున్న సందర్భంగా మంగళవారం త్రాగునీటి సరఫరా ఉన్న కాలనీలలో ఉదయం 6.30 నుండి కేవలం 30 నిమిషాలు మాత్రమే త్రాగునీటి సరఫరా జరుగుతునని మిషన్ భగీరథ ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు గమనించి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

### -'నషాముక్త్‌భారత్' కార్యక్రమంలో జిల్లాజడ్జి,ట్రైనీ ఐపిఎస్

మధిర,జూన్26ప్రభాతవార్త

మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతిఒక్కరు బాగస్వాములు కావాలని జిల్లా న్యాయసేవాసాధికారత సంస్థ సెక్రెటరి జడ్జి జావెద్‌పాషా, మధిరటౌన్ ఎస్‌హెచ్‌వో ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్‌లు పేర్కొన్నారు. సోమవారం మధిర పట్టణంలోని మత్తుపదార్థాల పునరావాసకేంద్రంలో షేర్ సంస్థ డైరెక్టర్ గోపాల్‌రెడ్డిఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నషాముక్త్ భారత్ కార్యక్రమంలో బాగంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు,డ్రగ్స్, గంజాయి, బోనిఫిక్స్ ఇతర మత్తుతో కూడిన నిషేధిక పదార్థాల వినియోగం విషయమై యువత, విద్యార్థులు వాటికి అలవాటుపడకుండా ప్రత్యేకంగా వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నదన్నారు. నిషేధిత మత్తుపదార్థాలను వాడడం వలన అనారోగ్యాలపాలై ప్రాణాపాయ పరిస్థితులు నెలకొంటాయన్నారు. సమాజంలో



వీటి జాడలేకుండా చేయాల్సిన బాద్యత సమాజంలోని ప్రతిఒక్కరిపై ఉన్నదన్నారు. ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతికపరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని చెడువ్యసనాలకు అలవాటుపడకుండా యువత తమ భవిష్యత్‌పై దృష్టిసారించి ముందుకుసాగాలన్నారు. మధిర ప్రాంతంలో మాదకద్రవ్యాలు,గంజాయి, ఇతర నిషేధిత పదార్థాలకు సంబందించి వినియోగం, లభ్యతలపై ఏవిధమైన సమాచారం తెలిసినా తమదృష్టికి కాని, 100కు కాని ఫోన్‌చేసి సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వ సిహెచ్‌సి వైద్యాధికారి డా.అనిల్‌కుమార్ మాట్లాడుతూ మత్తుపదార్థాలకు అలవాటుపడితే నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో మందులను వాడాల్సి ఉంటుందని సూచించారు. ఈసందర్భంగా హెచ్‌ఐవి,ఎయిడ్స్‌పై సామాజిక దృక్పదంతో ప్రజల్లో అవగాహనను చైతన్యాన్ని కల్పిస్తున్న వైద్యశాఖ హెచ్‌ఎ లంకాకొండయ్యను జడ్జి,ట్రైనీఐపిఎస్‌లు సన్మానించారు. ఈకార్యక్రమంలో మధిర జూనియర్ సివిల్‌జడ్జి కె.కార్తీక్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్‌ఐలు చంద్రశేఖర్, షర్వాణి,ఎంపిడివో ఎస్‌కె.సిలార్‌సాహేబ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన ర్యాలీ

-విద్యార్థులతో అవగాహన సదస్సు

మధిర,జూన్26ప్రభాతవార్త

మాదకద్రవ్యాల నిర్మూలనా వారోత్సవాలలో బాగంగా సోమవారం మధిర పట్టణ పోలీస్‌ల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. మధిర టౌన్ పోలీస్‌స్టేషన్ నుండి పట్టణంలోని ప్రధానవీధుల మీదుగా సాగిన ఈర్యాలీలో సిఐ ఒడ్డేపల్లిమురళి, టౌన్ ఎస్‌హెచ్‌వో ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్,ఎస్‌ఐ సోమసతీష్‌కుమార్, అదనపు ఎస్‌ఐలు కవిత,స్వప్నలతో పాటు పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని శ్రీనిధి జూనియర్‌కళాశాలలోని విద్యార్థులకు' మాదకద్రవ్యాల నిర్మూలన- విద్యార్థులు,యువతపాత్ర' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈక్రమంలో నిర్వహించిన అవగాహన సదస్సులో అధికారులు మాట్లాడుతూ దేశానికి భవిష్యత్ నిర్దేశకులుగా ఉన్న నేటి విద్యార్థులు, యువత సమాజంలోని అసమానతలు, సామాజికరుగ్మతలు, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రత్యేకించి మత్తుపదార్థాలకు బానిసలుగా మారితే కెరీర్



కోల్పోవడంతో పాటు వారికుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగంచేసుకుని ప్రభుత్వ తోడ్పాటు ఆసరాగా ఉన్నతస్థితికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో శ్రీనిధి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తాళ్లూరిరమేష్, అధ్యాపకులు,పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 26 ప్రభాతవార్త

పంట రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్‌తో స్థానిక ఆర్‌డివో కార్యాలయం వద్ద సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం నియోజకవర్గ కమిటి ఆధ్వర్యంలో వందలాది మంది రైతన్నలతో దాదాపు గంటన్నరసేపు ధర్నా నిర్వహించడం జరిగింది. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సూపరిండెంట్ ప్రభాకర్‌కు ఇవ్వడంజరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ తక్షణమే పంటల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధరణిలో ఉన్న అనేక లోపాలను, 47 తప్పులనుసవరించి రైతులను ఇబ్బందుల నుండి ఆదుకోవాలని కోరారు. పోడు భూములు రైతులు 30, 40 సంవత్సరాలుగా సాగు చేస్తున్న వాస్తవ పోడు రైతులందరికీ పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు ఎల్లావుల రాములు మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అరికట్టాలని, కల్తీ



విత్తనాలు అమ్మేవారిపై పిడి యాక్ట్ పెట్టాలని, రాష్ట్రంలో అనేక చోట్ల కల్తీ విత్తనాలను గుర్తించి పట్టుకుంటున్నప ్పటికీ ఎక్కడ పిడి యాక్ట్ పెట్టలేదని, తక్షణమే పిడి యాక్ట్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పోజు సూర్యనారాయణ అధ్యక్షతన మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని, సబ్సిడిపై రైతులకు విత్తనాలు, ఎరువులు అందించాలని, ట్రాక్టర్ ఉన్న రైతులకు సబ్సిడిపై పుల్ వీల్స్, ఆఫ్‌వీల్స్, కల్టివేటర్, పట ్లర్ అందించాలని కోరారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని వారన్నారు. తక్షణమే వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి భూసార పరీక్షలు చేసి కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఎల్లావుల రమేష్, మామిడి నర్సయ్య, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, చిలక రాజు శ్రీనివాస్, అమరారపు పున్నయ్య, జడ వెంకన్న, పి.వెంకటరెడ్డి, సోమగాని కృష్ణ, ఎల్లావుల ఉమ, సుందరి పద్మ, కందుల వెంకటేశ్వర్లు, అంబటి భిక్షంనాయుడు, మామిడి నర ్సయ ్య, వాసుదేవరావు, చిన్నగాని సైదులు, కత్తి శ్రీనివాసరెడ్డి, కడియాల అప్పయ ్య, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి హుండీ లెక్కింపు విజయవంతం

-శ్రీస్వామి వారి హుండీ ఆదాయం రూ.56,06.274



ఎర్రుపాలెం, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం మండలంలోని జమలాపురంలో గల శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో దేవస్థాన సిబ్బంది నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ .. శ్రీస్వామి వారి హుండీ ఆదాయం రూ.56,06,274లు వచ్చాయని,ఈ ఆదాయం 102 రోజులదని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీని వాస్, ఆలయప్రధానఅర్చకులు ఉప్పల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కే.విజయ కుమారి, సిబ్బంది, శ్రీసత్యసాయి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఎస్‌డిఎఫ్ నిధులతో సిసిరోడ్డు పనులు



మధిర,జూన్26ప్రభాతవార్త

ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద మంజూరైన రూ.10లక్షలతో చేపట్టనున్న సిసిరోడ్డు పనులకు మాటూరుపేట, నిదానపురం గ్రామాలలో అభివృద్ధి పనులకు సోమవారం జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్‌తో కలిసి సర్పంచ్‌లు భూమిపూజ చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ జిల్లాలోని అన్ని గ్రామపంచాయితీలకు రూ.10లక్షల చొప్పున ప్రత్యేకనిధులు కేటాయించి గ్రామాలలో అభివృద్ధి పనులకు అవకాశం కల్పించారన్నారు. పల్లెప్రగతితో ఇప్పటికే గ్రామాలలో ప్రణాళికాయుతంగా అభివృద్ధిపనులను చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతున్నదన్నారు. మాటూరుపేటలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ రావూరిశివనాగకుమారి,ఎంపిటిసి,గ్రామపంచాయితీ వార్డుసభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఎఫ్ఎల్‌సి: ఇంచార్జి కలెక్టర్

ప్రభాతవార్త, సూర్యాపేట

జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో నిర్దేశించిన సమయానికి ఎఫ్ఎల్‌సి విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్, డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటింగ్ యంత్రాలను పటిష్టంగా ఎఫ్ఎల్‌సి పూర్తి చేయడం జరిగిందని, జూన్ 12 నుండి 25 వరకు జరిగిన ఓటింగ్ యంత్రాల ఎఫ్ఎల్‌సి నిర్వహణ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు 2514, కంట్రోల్ యూనిట్లు 1948, వివిప్యాట్స్ 1915 జిల్లాకు రావడం జరిగిందని, ఈ నెల 12 నుండి 25 వరకు బ్యాలెట్ యూనిట్లు 2465, కంట్రోల్ యూనిట్లు 1941, వివిప్యాట్స్ 1893 ఎఫ్ఎల్‌సి చేశామన్నారు. పరిశీలనలో భాగంగా బ్యాలెట్ యూనిట్లు 49, కంట్రోల్ యూనిట్లు 7, వివిప్యాట్స్ 22లను డిఫాల్టుగా గుర్తించడం జరిగిందని ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.




## గ్రూప్4 పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### -జిల్లాకలెక్టర్ దురిశెట్టి అనుదీప్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 26 - ప్రభాతవార్త:



వచ్చేనెల ఒకటో తేదీ నుంచి నిర్వహించే గ్రూప్ ఫోర్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశించారు. సోమవారం ఐడీవోసీలో మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ, వైద్య, విద్యుత్ తదితర శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. జిల్లాలో మొత్తం 77 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 8 గంటల నుంచి 9.45 గంటల లోగా, మధ్యాహ్నం నిర్వహించే పేపర్2కు మధ్యాహ్నం 2.15 గంటల్లోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని చెప్పారు. ఉదయం 9.45 గంటలకు, మధ్యాహ్నం 2.15 గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేయడం జరుగుతుందని, ఆ తర్వాత నిమిషం ఆలస్యమైనా అనుమతించేది ఉండదని, ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 26 - ప్రభాతవార్త:



స్థానిక సాంఘిక సంక్షేమ గురుకులాల్లో చదివి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో సీట్లు సాధించిన పలువురు విద్యార్థులను జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ సన్మానించారు. పాల్వంచ గురుకుల కళాశాలలో చదివి



కాలికట్‌లో ఎన్ఐటీలో సీటు సాధించిన జి.అనీల్, ఆచార్య ఎన్‌జీ రంగా యూనివర్సిటీ బాపట్లలో సీటు సాధించిన ఎన్.వినయ్‌ను, ములకలపల్లి బాలికల గురుకుల కళశాల నుంచి ఎన్ఐటీ వరంగల్‌లో సీటు సాధించిన అపర్ణను కలెక్టర్ అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, డీసీవో డాక్టర్ కే.వెంకటేశ్వర్లు, సునీత, పాల్వంచ ఎంఈవో శ్రీరాంమూర్తి, గురుకుల ప్రాంతీయ అధికారి కొత్తపల్లి ప్రత్యూష పాల్గొన్నారు. ఎన్ఐటీలో సీటు సాధించిన వారికి ఒక్కొక్కరికి రూ.40 వేలు చొప్పున, ఏజీబీఎస్‌లో సీటు సాధించిన వారికి రూ.25 వేలు చొప్పున నగదును అందించారు.

# దొడ్డు రకం వడ్లు సాగు వద్దు

### -జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్

టేకుమట్ల, జూన్ 26, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ వానాకాలం వరి పంట సాగులో భాగంగా దొడ్డు రకమైన 1001 వడ్లను సాగు చేయకూడదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ అన్నారు. సోమవారం మండల విజయభాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సోమవారం మండల రైతు మండల కో ఆర్డినేటర్ కూర సురేందర్ రెడ్డి అధ్యక్షతన రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ హాజరై ఆయన మాట్లాడుతూ రైతులు వరి పత్తి మిరప పంట సాగులో స్థానిక వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనలు సలహాలు తీసుకుంటూ పంటలను సాగు చేసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవడం వల్ల రైతులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతారని టేకుమట్ల మండలంలోని ప్రతి రైతు ఆయిల్ ఫామ్ పై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నూతనంగా ఎన్నికైన రైతు బంధు కార్యవర్గ జిల్లా సభ్యుడు భిక్కనేని సంపత్‌రావును సర్పంచులు ఎంపిటిసి సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, రైతు బంధు జిల్లా కోఆర్డినేటర్ హింగే మహేందర్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు పొలాల నరోత్తమ్‌రెడ్డి, బిల్లకంటి ఉమేందర్‌రావు, ఎంపిటిసి సభ్యులు ఆది సునిత రఘు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపని చేస్తే గెలుపు మనదే

భూపాలపల్లి, జూన్26, ప్రభాతవార్త



వచ్చే నాలుగు నెలల పాటు కష్టపడి పని చేస్తే గెలుపు మనదే అని టీపీసీసీ మెంబర్, భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రేస్ కార్యాలయంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణంలోని 30 వార్డులకు చెందిన ముఖ్య కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రేస్ అని వచ్చే ఎన్నికల్లో గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో ఎలాంటి ప్రగతి సాధించకుండా దశాబ్ది ఉత్సవాలను జరుపుకోవటాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందని, ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. టీపీసీసీ మెంబర్ చల్లూరి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, మహేష్‌రెడ్డి, నాయకులు మండల తిరుపతి, భువనసుందర్, పోరిక సమ్మయ్యనాయక్, కర్ణాకర్, తోట సంతోష్, రాంనేని రవీందర్, అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, వెంకీయాదవ్, భూమయ్య, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## గౌడ విద్యార్థులకు ఆర్థిక సహాయం

భూపాలపల్లి, జూన్26, ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం గోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గోపా ఆధ్వర్యంలో పదవ, ఇంటర్, ఐఐటిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదుతో పాటు సర్టిఫికెట్స్, ప్రతిభ పురస్కారాలను అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఆరుగురు గౌడ విద్యార్థులకు పురస్కారాలను అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, గోపా జిల్లా కన్వీనర్ బుర్ర సునిత, మోకుదెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్ర కుమారస్వామి, కో కన్వీనర్ బుర్ర సదానందం, నాయకులు కోల రాజమల్లుగౌడ్, బుర్ర రాకేష్, మాటూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలి

భూపాలపల్లి, జూన్26, ప్రభాతవార్త




ప్రతి కేసు విషయంలో సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకొని త్వరితగతిన విచారణ చేపట్టి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. షీటీమ్స్, సైబర్‌క్రైమ్, అక్రమ మానవ రవాణ వంటి అంశాలపై అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు. విధుల పట్ల నిబద్ధతతో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ నేరస్తులకు శిక్షపడే విధంగా చేస్తూ బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా పనిచేయాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షలో అడిషినల్ ఎస్పీ ఏఆర్ శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు రాములు, రామోహన్‌రెడ్డి, వర్టికలన డీఎస్పీ కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బీజేపీ కార్యక్రమం

భూపాలపల్లిరూరల్, జూన్26, ప్రభాతవార్త



ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని 20వ వార్డులో పట్టణ అధ్యక్షుడు సామల మదుసూదన్‌రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జీ బట్టు రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రధానమంత్రి 9 ఏళ్ల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమంను నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరించటం జరుగుతుందని వెల్లడించారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 22 నుండి 30 వరకు ప్రతి రోజు బూత్ పరిధిలోని 100 కుటుంబాలను కలవటం జరుగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కోరటం జరుగుతుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, నాయకులు తుమ్మేటి రాంరెడ్డి, మండల రఘునాథ్‌రెడ్డి, పట్టెం తిరుపతి, శ్రీనివాస్, నాంపల్లి కుమార్, బూర పద్మ, తోట ఓదెలు, కోరే సుధాకర్, కాజీపేట భద్రయ్య, రమేష్, హరీష్ పాల్గొన్నారు.

# 2.99లక్షల ఎకరాలకు పట్టాలు ఇవ్వండి

**- ఒక్క ఎకరానికి పట్టా నిరాకరించినా పోడు ఉద్యమం తప్పదు**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

*కొత్తగూడెం టౌన్, జూన్ 26 - ప్రభాతవార్త:*



జిల్లాలో గిరిజన, గిరిజనేతర పోడు రైతులు 2,99,748 ఎకరాలకు పోడు పట్టాల కోసం ధరఖాస్తు చేసుకున్నారని, ప్రతీ ఎకరాకు పోడు పట్టా జారీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా డిమాండ్ చేశారు. స్థానిక శేషగిరి భవన్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోడు పట్టాల కోసం పేదలు అనాదిగా ఎదురుచూస్తున్నారని, వారి ఆశలకు అనుగుణంగా అధికార యంత్రాంగం, పాలకులు స్పందించాలని కోరారు. నిబంధనల పేరుతో పేదలకు అన్యాయం చేసి వారికి బ్రతుకుదెరువు లేకుండా చేయొద్దన్నారు. అనాదిగా పోడు సాగు చేసుకొని పేదలు జీవనం సాగిస్తున్నారని, ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని పోడును కాపాడుకుంటూ వస్తున్నారన్నారు. సీపీఐ చేసిన పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు ముందు వచ్చిందని గుర్తు చేశారు పోటు పట్టాల పంపిణీ ఏజెన్సీల్లో పండుగ వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరిగినా పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బందుల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, దుర్గారాశి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం టౌన్, జూన్ 26 - ప్రభాతవార్త:*




సామాజిక న్యాయం అమలుకు 28 ఏళ్ల వయస్సులోనే తన రాజ్యంలో బ్రాహ్మణేతరులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి సమాన అవకాశాలకు పునాదులు వేసిన మహనీయులు ఛత్రపతి సాహుమహారాజ్ జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. సాహు మహారాజ్ విద్య ప్రాముఖ్యతను గుర్తించి విద్యాసంస్కరణల కమిటీ ఏర్పాటు చేసి 1917లోనే ఉచిత నిర్బంధ విద్య అమలు చేశారని గుర్తు చేశారు. అంతేకాకుండా తన రాజ్యంలో కులాంతర, మతాంతర వివాహాల చట్టం తీసుకొచ్చి ప్రజాస్వామ్య విలువలకు పునాదులు వేశారని, హిందూ పిల్లల జోగిని వ్యవస్తను నిరోధించే చట్టం తెచ్చి వివక్ష అంటరానితనం నిషేదించి కొల్హాపూర్ సంస్థానాన్ని ఎన్నో మిగతా రాజ్యాలకంటే అధునాతన, ఆధునిక భావాలతో అభివృద్ధి పథంలో నడిపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్, శనిగరపు నిరంజన్ కుమార్, మాలోత్ వీరు నాయక్, పూర్ణచందర్, వంగా రవిశంకర్, సందేల సందీప్‌లు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ

*పాల్వంచ, జూన్ 26 - ప్రభాతవార్త:*

అంతర్జాతీయ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి ఆదేశానుసారం అంతర్జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మి, వాసవీ క్లబ్ జిల్లా ఇంచార్జి చలువాది ప్రకాష్ ఆధ్వర్యంలో వాసవీ క్లబ్, వనితా క్లబ్ అధ్యక్షులు జూలూరి మల్లేష్, జూలూరి మణి సహకారంతో డాన్ టూ డెస్క్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిస్ట్రిక్ 106ఏ రీజియన్ 2 జోన్ 1లో గల పాల్వంచ శాస్త్రీరోడ్‌లో ఉన్న రామాలయంలో వాసవీ క్లబ్ వనితా క్లబ్ సహకారంతో చేసిన సేవా కార్యక్రమాలు, బియ్యం, పప్పు, నిత్యావసరాలు, దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని నఇర్వహించారు. యోగా టీచర్‌కు సన్మానించారు. దేవాలయంలో భక్తులు కూర్చోవడానికి కుర్చీలు అందజేశారు. మొక్కలు నాటారు. తహసీల్దార్ రంగా ప్రసాద్, తోట శ్యాంప్రసాద్, గుండు శ్రీనివాసరావు, పల్లపోతు సాయిబాబా, మిర్యాల నాగశ్రీలత, వంకధార ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామి ఆలయంలో జన్మనక్షత్ర దిన పూజలు

*పాల్వంచ, జూన్ 26 - ప్రభాతవార్త:*



అయ్యప్ప స్వామి జన్మదిన నక్షత్రమైన ఉత్తరానక్షత్ర పుణ్యదినాన్ని పురస్కరించుకొని పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. సోమవారం తెల్లవారు జాము నుంచి దేవాలయం ప్రధాన పూజారి బృందావనం నరసింహమూర్తి ఆధ్వర్యంలో గణపతి హోమం, మహాభిషేకం, అలంకరణ లాంటి ప్రత్యేక పూజలు చేశారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కనగాల రాంబాబు పాల్గొన్నారు.

## బీసీ రుణాల పరిశీలన షురూ

*ఇల్లెందు రూరల్, జూన్ 26 - ప్రభాతవార్త:*



ఇల్లెందు మండలంలోని బొజ్జయిగూడెం గ్రామంలో బీసీ రుణాల పరిశీలన మొదలైంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి పథకాల్లో అనుగుణంగా బీసీలకు లక్ష రూపాయల లోన్ మ ంజూరు చేయడం జరిగింది. అవి వాస్తవమైన లబ్ధిదారులకు చేకూరుస్తాయో లేదా అని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పరిశీలించి మంజూరు కావాల్సిన కాగితాలను సక్రమంగా ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీమల నాగరత్నం, సర్పంచ్ వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ బృందం సందర్శనలో పాల్గొన్నారు.

## సీపీఐ సీనియర్ నాయకులు వనమా పిచ్చయ్య మృతికి సంతాపం

*చుంచుపల్లి, జూన్ 26 - ప్రభాతవార్త:*

సీపీఐ సీనియర్ నాయకుడు, విద్యానగర్ ప్రాంతానికి చెందిన వనమా పిచ్చయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, బానోత్ గోవిందులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఫోన్‌లో రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.




## మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా శనగ లక్ష్మణ్

*చుంచుపల్లి, జూన్ 26 - ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ చుంచుపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా శనగ లక్ష్మణ్‌ను నియమిస్తూ టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ నియామక పత్రాన్ని అందించారు. పార్టీ కోసం తాను అనునిత్యం పనిచేస్తూ ప్రతీ ఒక్క కార్యక్రమంలో పాల్గొంటూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని, తనకు బాధ్యతలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతిరానయల రవి, రాయల శాంతయ్య, మల్లికార్జున్, ఆంతోటి పాల్, బద్ది కిషోర్, నాగరాజు పాల్గొన్నారు.

## జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడిగా పల్లపు వెంకటేశ్వర్లు

*చుంచుపల్లి, జూన్ 26 - ప్రభాతవార్త:*



జిల్లా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడిగా పల్లపు వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. 500 మంది ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. మండలంలోని ఏవీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ జెరిపేట సత్యనారాయణ, వైస్ చైర్మన్ ఎత్తిరి అంతయ్య సమక్షంలో ఆయన ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామల చెందారావు, బాణం నాగేశ్వరరావు, సాయిరాం, ముద్దంగుల వెంకటేశ్వర్లు, గోగుల వెంకటేశ్వర్లు, గుంజాల వెంకటేశ్వర్లు, ఇడగోటి మహేష్, ముద్దంగుల శేఖర్, నరసింహారావు, వెంకట్రావ్, మేఘనాథం, కుంచం భాస్కర్, రాజు, రాపాని దుర్గ పాల్గొన్నారు.

## ఇందిరానగర్ పాఠశాలలో పఠనోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 26 - ప్రభాతవార్త:*

రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పఠనోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చేనెల 30వ తేదీ వరకు ఈ కార్యక్రమం ఉంటుందని, విద్యార్థులు అందరూ ధారాళంగా చదవడం, చదువు ఒక అలవాటుగా మారడం, విద్యార్థులు స్వతంత్ర పాఠకులుగా ఎదగాలనే లక్ష్యంతో పిల్లలతో చదివించుతూ మళ్లీ వాళ్లంతట వాళ్లే చదివేలా చేయడం ఒక ఉద్యమంలా సాగాలని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతిరాణి, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, టీచర్ శౌరి ఇన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీలను తనిఖీ చేసిన జిల్లా ఉద్యాన అధికారి

కొత్తగూడెం, జూన్ 26 - ప్రభాతవార్త:



జిల్లాలోని మిర్చి, కూరగాయల నారు పెంచే నర్సరీ కేంద్రాలను జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న తనిఖీ చేశారు. ఇల్లెందు, టేకులపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు తదితర మండలాల్లో పలు మిర్చి, కూరగాయల నారు పెంచే నర్సరీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. నర్సరీల్లో పాటించాల్సిన పలు మెలైన యాజమాన్య పద్ధతులు, నర్సరీ నియమ నిబందనలు తెలియజేసిఇ వాటిని పాటించాలని అన్నారు. రైతులు అంగీకారం తెలిపిన రకాలను, పేరు గాంచిన రకాలను, వ్యవసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల మిరప, కూరగాయల నారును పెంచాలని, నర్సరీ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించాలన్నారు.

## కలెక్టరట్‌లో అక్రమ రవాణాకు వ్యతిరేకంగా దినోత్సవం

కొత్తగూడెం, జూన్ 26 - ప్రభాతవార్త:



అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ అనుదీప్ సమక్షంలో మీటింగ్ హాల్‌లో మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, తెలియపర్చి పోస్టర్లను, కరపత్రాలను విడుదల చేశారు. ప్రతిజ్ఞ చేయించారు. పోస్టాఫీస్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ప్రారంభించారు. జిల్లా సంక్షేమాధికారి సబిత, గురునాథ్ రాథోడ్, సీహెచ్ నాగేశ్వరరావు, అశోక్ కుమార్, సాయికుమార్, గౌతమ్, ఆబీద్, సీడీపీవోలు స్వర్ణలత లెనీనా, కనకదుర్గ, హరికుమారి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు లయన్స్ క్లబ్ చేయూత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం పెద్దబండిరేవు గ్రామంలో గత రెండు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు భద్రాచలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, కూరగాయలు, బియ్యం, రూ.2వేల నగదు చొప్పున బాధిత కుటుంబానికి అందించారు. సోమవారం పెద్దబండిరేవు గ్రామంలో జరిగిన సీనియర్ లయన్స్ సభ్యుడు యోగి సూర్యనారాయణ మాట్లాడుతూ .. అగ్నిప్రమాదం సంబవించడం బాధాకరమైన విషయమని, ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని, తక్షణమే స్పందించి అగ్నిప్రమాద బాధితులకు చేయూత అందిస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి గుండు శరత్, కోశాధికారి జీ.భరత్‌కుమార్, లయన్స్ సభ్యులు పిల్లిపెళ్ళి రంగారెడ్డి, పంజా సునీల్‌కాంత్, బొల్లి సూర్యచంద్రరావు, తాళ్ళూరి ఆదినారాయణ, జయరాజ్, కారం పుల్లయ్య, ఎంపీటీసీ యలమంచి వంశీకృష్ణ, ఉపసర్పంచ్ వాగే ఖాదర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

### - కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

కొత్తగూడెం, జూన్ 26 - ప్రభాతవార్త:



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణ నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల వినతులు స్వీకరించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ధరఖాస్తులను అనుసరించి పర్యవేక్షణ చేయాలని డీఆర్‌వో అశోక్ చక్రవర్తికి సూచించారు. జిల్లా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# "మత్తు"..తో జీవితాలు చిత్తు

### గంజాయి సాగు,రవాణా చట్టరీత్యా నేరం

### కరకగూడెం ఎస్సై రాజారామ్

కరకగూడెం,ప్రభాతవార్త:

అదేమి దురదృష్టమో కానీ..ప్రపంచం ఎంతఎత్తుకు ఎదుగుతున్నా.మరో వైపు అంతగా దిగజారి పోతూనే ఉంది.మత్తు మాదక ద్రవ్యాల ఉబిలోపడి లక్షలాది మంది తమజీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారు.

కరకగూడెం మండలపరిధిలోని నీలాద్రిపేట వలస ఆదివాసీ గ్రామంలో సోమవారం కరకగూడెం పోలీసుల ఆద్వర్యంలో మాదక ద్రవ్యాల,వాడకం,అమ్మకం ఒకవేళ వాడితే వచ్చే దుష్ఫలితాలపై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కరకగూడెం ఎస్సై రాజారామ్ మాట్లాడుతూ.. అదేమి దురదృష్టమో కానీ..ప్రపంచం ఎంతఎత్తుకు ఎదుగుతున్నా.మరో వైపు అంతగా దిగజారి పోతూనే ఉంది.మత్తు మాదక ద్రవ్యాల ఉబిలో పడి లక్షలాది మంది తమజీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారు.ఒకప్పుడు యువత మద్యపానం ధూమపానం తధితర చేడు వ్యసనాలపై ఆరోగ్య,ఆర్థిక సమస్యలతో సతమతమయ్యేవారు.ఇప్పుడు యువతలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతుంది.



దీనివల్ల వీరికి తాత్కాలిక ఆనందం కలుగుతన్నా వాస్తవ పరిస్థితుల నుంచి తప్పించుకోవాడానికి ఉపయోగ పడుతన్నా అది ఇంటిని. వంటిని కుటుంబాన్ని ద్వంసం చేస్తుంది. నిజానికి ఇది ఒకవ్యసనం కింద మారనంత వరకు ఇందులో నుంచి బయట పడటం అంత కష్టమేమీ కాదు.పల్లెల్లో యువత మత్తుకు బానిసలవుతున్నారు.ఓటమి తట్టుకోలేక, చదువు బుర్రకు ఎక్కక,చెడు స్నేహాలువంటి అనేక కారణాల వల్ల వీరు మాద ద్రవ్యాలకు అలవాటు పడి తమవిలువైన కాలాన్ని ఆరోగ్యాన్ని జీవితాన్ని కొల్పొతున్నారు.వీరు ప్రారంభంలో సరదాగా మత్తు తిసుకుంటారు. లేదా ఎవరైనా వీరికి అలవాటు చేస్తారు. గంజాయి,వంటి నిషేదిత మందుల నుండి మరికొన్ని అనుమతి ఉన్నమందులను కూడా అవసరం లేక పోయినా వాడటం లేదా పరిమీతికి మించి వాడటం వల్ల తీవ్ర స్థాయిలో మానసిక సమస్యలు వస్తాయి.విచక్షణ కొల్పోతారు.మెదడు నాడీ వ్యవస్థ పై తీవ్ర చెడు ప్రభావం పడుతుంది.ఫలింతంగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడ్డవారు హింసాత్మక ప్రవృత్తిని పెంచుకుంటారు.కొన్ని సార్లు ఆత్మహత్యకు పాల్పడుతారు.మత్తు పదార్థాలను వినియోగించడం వల్ల వచ్చేనష్టలను వివరించారు. అలాగే ఎవరైనా గంజాయి సాగుచేసినా, మత్తు పదార్థాలను తమదగ్గర ఉంచుకున్నా. అమ్మినా, కొన్నా చట్టరీత్యా నేరమని అలాంటి వారి గురించి తమకు సమాచారం అందిచాలని అలాంటివారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు.

# ఐసీడీఎస్ రక్షణ కోసం పోరాటాలకు సిద్ధం కండి

### -అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం వలన అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌ల భవిష్యత్తు ప్రశ్నార్ధకరంగా మారనుందని ఐసీడీఎస్ వ్యవస్థను క్రమంగా రద్దు చేసే ప్రమాదం ఉందని, అందుకు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మీ పిలుపునిచ్చారు. రాష్ట్ర జీపు జాత కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం మండలంలో మోతుపాడు గ్రామం వద్ద జరిగిన అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ.జయలక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ .. అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న జీపు జాత



సోమవారం దుమ్ముగూడెం మండలం చేరుకుందని, కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం ఐసీడీఎస్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ బడ్జెట్‌లో 40 శాతం నిధులను కోత పెట్టిందని, ఐసీడీఎస్ సంరక్షణ కోసం అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ టీచర్‌లకు మినీ టీచర్‌లకు, హెల్పర్‌లకు, గ్రాడ్యుటీ చట్టాన్ని అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఆరోగ్య లక్ష్మీ, మినీ ఛార్జీలను పెంచాలని, ధరలకు అనుగుణంగా వేతనాలు పెంపుదల, ఉద్యోగ భద్రత, తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడం లేదని ఆమె దుయ్యబట్టారు. పాండిచేరి, కేరళ రాష్ట్రాల తరహాలో అంగన్‌వాడీలో పనిచేస్తున్న టీచర్‌లకు, హెల్పర్‌లకు చట్టబద్ధతమైన ఉద్యోగ భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ నాయకురాలు కృష్ణవేణి, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.పద్మ, అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ, వీరభద్రమ్మ, గజలక్ష్మీ, కమలాదేవీ, రాధ, విజయ, రమణ, బుజ్జమ్మ, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వైభవోపేతంగా జగన్నాథ స్వామి రథయాత్ర

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఇస్కాన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో మొట్టమొదటిసారిగా జగన్నాథ రథయాత్రను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ జెండా ఊపి ప్రారంభించారు. 7001వ రథయాత్రను ఖమ్మం నుండి ప్రారంభిచడం జిరగింది. జగన్నాథుడు సుభద్ర బలరాముడు రథం పూలమాలలతో అలంకరింపబడి అంగరంగ వైభవంగా, అత్యంత వైభవోపేతంగా హారే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హారే హరే, హరే రామ హరే రామ, రామ రామ హరే హరే భవనామంతో భక్తులంతా నృత్యం చేసుకుంటూ, మేళ తాళములతో అశేష భక్తజన సందోహంలో ఆనందదాయకంగా కొనసాగింది. ఆధ్యాత్మిక వాతావరణం ఖమ్మం పట్టణంలో నెలకొంది. ఈ రథయాత్ర వర్తక సంఘ భవనం వద్ద మొదలై, గాంధీచౌక్, పొట్టి శ్రీరాములు రోడ్డు, శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయం గుండా, కాల్వొడ్డు, పాత బస్టాండ్, వైరా రోడ్ మీదుగా,



నాగార్జున ఫంక్షన్ హాల్ వద్ద రథయాత్ర ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు విష్ణు స్వామిదాస్, జీవదాస్, నెల్లూరు నుండి, తిరుపతి నుండి, విజయవాడ నుండి వచ్చారు. సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, డిసిసి బ్యాంక్ చైర్మన్ కురాకల నాగభూషణం, చాంబర్ కామర్స్ చిన్ని కృష్ణారావు, 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్‌రావు, పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కడవెండి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మా భూములు మాకు ఇవ్వాలి ఆ భూములకు పట్టాలు ఇవ్వాలి: న్యూడెమోక్రసీ



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

చర్ల మండలం దేవరపల్లి గ్రామపంచాయతీ మామిడి గూడెం గ్రామానికి చెందిన భూములను ఫారెస్ట్ వారు పంచాయతీ మామిడి గూడెం గ్రామానికి చెందిన భూములను ఫారెస్ట్ వారు ఆక్రమించు కోవడం కోసం ప్రయత్నం చేస్తున్నారని తక్షణమే ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు. సోమవారం భద్రాచలంలోని ఐటిడిఏ ఆఫీస్ కార్యాలయం ముందు మామిడిగూడెం ప్రజలతో పోడు భూముల సమస్యలపై ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ ధర్నాని ఉద్దేశించి గౌని నాగేశ్వరరావు సతీష్‌లు ప్రసంగించారు. మామిడిగూడెం ప్రజలు 1995కు ముందు నుంచే ఆ భూములో సాగు చేసుకుని అనేక నిర్బంధాలను ఎదుర్కొని కేసుల పాలై ఆ భూములలో సాగు చేసుకుంటుంటే ఫారెస్ట్ వారు ఈ 2019లో వచ్చి అవి మొక్కలు నాటి వారి పంటలను ధ్వంసం చేయడం సిగ్గుమాలిన చర్య అని ఎన్నో సంవత్సరాలుగా సాగులో ఉన్న భూమిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంగారు తెలంగాణ అంటూనే గిరిజన యొక్క పోడు భూములను లాక్కోవడం విడ్డూరంగా ఉందని వారన్నారు. మామిడి కూడా ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటుంటే వారి భూములకు పట్టాలి ఇవ్వకపోగా ఫారెస్ట్ వారు ప్రభుత్వం కల్పి సోమవారం భూముల్ని మొక్కలు నాటడం మంచి పద్ధతి కాదని వారన్నారు. అలాగే ఈ మధ్యకాలంలో సాగు చేసుకుంటున్న మహిళలపై బీట్ ఆఫీసర్ చేయి చేసుకోవడం అసభ్యకరంగ ప్రవర్తించడం మంచిదికాదని, తక్షణమే ఆ బీటా ఆఫీసర్ పేరు తీసుకుని మామిడిగూడెం ప్రజల భూములకు పట్టాలు ఇవ్వాలని ఆ భూములకు వాళ్లకే చెందే విధంగా పీఓ ఆలోచించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీగా కోరుతున్నామని అన్నారు. న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు జక్కుల రాంబాబు, కెఎస్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పెంటమ్మ, లక్ష్మి, ఆదిలక్ష్మి, సుశీల, వెంకటేశ్వర్లు, రామారావు, వరలక్ష్మి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ విద్యార్థులకు ఘన సన్మానం

సారపాక ప్రభాతవార్త:



స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యార్థులు నవోదయ పరీక్షలో విజయ దంకా మ్రోగించారు. ఈనెల 21 ప్రకటించిన నవోదయ పరీక్ష ఫలితాలు జాతీయస్థాయిలో తన ప్రతిభ పాటవాలను నిరూపించుకొని నవోదయలో సీట్లు సాధించిన సందర్భంగా సారపాక గ్రామపంచాయతీ ఈఓ మహేష్ విద్యార్థులను మెమొంటో, శాలువాలతో సత్కరించి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. మండలంలో ఇంత మంది విద్యార్థులను జాతీయ స్థాయి విద్యలో మొదటి స్థానంలో నిలుపుతున్నందుకు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్‌కి కూడా అభినందనలు తెలియజేశారు. మండలంలో ఇంత మంచి స్కూలు ఉన్నందుకు గర్వపడుతున్నామని, ఇకముందు కూడా నవోదయ, జూనియర్ కాలేజ్ స్థాయిలో మెయిన్స్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షల్లో కూడా మంచి ర్యాంకులు సధించి మండలానికి, సారపాకకి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇంతటి విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్, ముఖ్యఅతిథిగా సారపాక గ్రామపంచాయతీ ఈఓ మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమస్యలను పరిష్కరించండి

## -చర్ల తహసిల్దార్ భరణిబాబుకు వినతి

చర్ల ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆదేశాల మేరకు చర్ల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వారి సమస్యలపై చర్ల మండల తహసిల్దార్ భరణిబాబుకి వినతిపత్రం అందజేశారు. పెన్షనర్లు వివిధ అనారోగ్యం కారణలతో ఆసుపత్రుల్లో లక్ష రూపాయలు బిల్లులు చెల్లించవలసి వస్తున్నందున 1వ పిఆర్సి సిఫార్సులకు అనుగుణంగా పెన్షనర్ల మూలవేతనం నుండి 1 శాతం మినహాయించి పూర్తి స్థాయిలో ఈహెచ్ఎస్ అమలు పరుచుటకు మనవి 2 పెన్షనర్ల నుండి కమ్యుటేషన్ ద్వారా పొందిన మొత్తమును 15 సంవత్సరాల వరకు మినహాయించబడుతున్నది. ఆ రికవరీ కాలాన్ని 12 సంవత్సరాలకు తగ్గించాలని మనవి, పెండింగ్‌లో ఉన్న రెండు డిఆర్‌లు చెల్లించాలని ప్రతి నెలా 1వ తేదీన పెన్షన్లు చెల్లించాలని, 10 సమస్యలతో వినతిప్రతం సమర్పించారు. కార్యదర్శి టిజె బాలరాజు, ఉపాధ్యక్షులు బివిఎస్ఎల్ నరసింహారావు, జిల్లా కౌన్సిలర్ దొడ్డి తాతారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.వెంకటరమణ, తదితర రిటైర్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.




# నేత్రానందపర్వంగా శ్రీ సాయినాథునికి విభూదితో అభిషేకం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



గాంధీచౌక్ వరప్రదాత షిరిడిసాయి మందిరం 13వ వార్షికోత్సవం సందర్భంగా గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా గణపతి పూజ, మంటప ఆరాధన శ్రీసాయినాధునికి భస్మం(విభూది)తో అభిషేకం, మృత్యుదోష నివారణార్థం రుద్రహోమం, సాయి హారతులు, నీరాజన మంత్రపుష్పము, చతుర్వేదస్వస్తి, పవళింపుసేవ వంటి కార్యక్రమాలను నిర్వహించామని ఆలయం చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, సెక్రటరీ అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ళ వెంకట జగన్మోహన్రావుల తెలిపారు. అంగరంగ వైభవంగా, కనుల పండుగ జరిగే ఆదిదంపతులైన పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవము వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# బూర్గంపహాడ్ మండల కేంద్రంలో 108 అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి మాట్లాడుతూ.. అతి పెద్ద మండలం అయిన బూర్గంపహాడ్ మండల కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనం లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబులెన్స్ భద్రాచలం నుండి లేదా పాల్వంచ నుంచి వచ్చేసరికి చాలా సమయం పడుతుందని, దాని వల్ల ప్రమాదానికి గురైన వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది అయితే ప్రాణాలే కోల్పోతున్నారని, తప్పనిసరిగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో 108 అంబులెన్స్ వాహానాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గతంలో కొన్ని రోజులు బూర్గంపహాడ్ మండల కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనం ఉంది అని, ఒక్కసారిగా ఇక్కడ నుంచి 108 వాహనం తీసివేశారని దానికి కారణాలేమిటో తెలియదని వాపోయారు. మండల కేంద్రంలో ఎన్నో యాక్సిడెంట్లు జరిగి అంబులెన్స అందుబాటులో లేక చాలామంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బూర్గంపహాడ్ మండల కేంద్రంలో 108 అంబులెన్స్ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ ఆధ్వర్యంలో దశలవారు ఉద్యమాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు భూక్య సుగుణ, ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.






# మున్సిపాలిటీలో వంద రోజుల పని ప్రవేశపెట్టాలి

**-మణుగూరులో సీపీఎం ప్రదర్శన**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26:*

మణుగూరు మున్సిపాలిటీలో వంద రోజుల పని ప్రవేశపెట్టాలని, నిరుపేదలందరికి ఇంటి స్థలం, రూ.5లక్షలు ఇవ్వాలని, పోడు సాగుదారులందరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మణుగూరు మండల సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహసీల్దార్ కె.నాగరాజుకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి నాగేశ్వరరావు, లెనిన్‌బాబు, సత్రపల్లి సాంబశివరావు, నర్సింహారావు, లక్ష్మణ్‌రావు, పద్మ, నాగలక్ష్మీ, రమేష్, శ్రీను, గౌరి, సత్యవతి, రాజగోపాల్, భీమయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ ఓటమే లక్ష్యంగా పని చేయాలి

**-మణుగూరు సీపీఎం రాజకీయ శిక్షణ తరగతుల్లో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్**


*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26:*




ప్రజల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ ఆర్థిక మతపరమైన అంశాల్లో విభజన రేఖను తెస్తూ అత్యంత ప్రమాదకరమైన బీజేపీని కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగా పని చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో మణుగూరు, అశ్వాపురం మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతుల్లో పాల్గొని పార్టీ నిర్మాణం అంశంపై మాట్లాడారు. ప్రజలపై కేంద్ర ప్రభుత్వం అనేక భారాలు మోపుతుందన్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లను ఏకం చేసి రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించాలన్నారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు మండల సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాయం నర్సింహారావు, లెనిన్‌బాబు, టీవీఎంవీ ప్రసాద్, సత్రపల్లి సాంబశివరావు, ఉప్పుతల నర్సింహారావు, పిట్టల నాగమణి, పద్మ, నాగలక్ష్మీ, లక్ష్మణ్‌రావు, గౌరి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని కలిసిన మాజీ ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26:*



పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ యువ అధినేత రాహుల్ గాంధీని కలిశారు. వచ్చే నెల 2న కాంగ్రెస్ పార్టీలో ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.

## అధికారం శాశ్వతం కాదు..

*కరకగూడెం,ప్రభాతవార్త:*

అధికారంలో ఉన్నామని ధీమాతో అన్యాయంగా ఏతప్పు చేయని టిడిపి నాయకులు తుళ్లూరి ప్రకాష్,రమేష్‌లను అరెస్టు చేయడం తగదని కరకగూడెం టిడిపి మండల అద్యక్షుడు సిరిశెట్టి కమలాకర్,పినపాక నియోజక వర్గనాయకుడు చందా మంధు ఆరోపించారు.బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని విస్మరించి కక్షసాదింపు చర్యలకు పాల్పడటం సరైంది కాదని పేర్కొన్నారు.ప్రజలు అన్నిగమనిస్తున్నారని వారన్నారు..



## బీటీపీఎస్ రైల్వే లైన్ నిర్మాణ పనులు పరిశీలించిన జెన్కో సీఅండ్ఎండీ ప్రభాకర్‌రావు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26:*



మణుగూరు మండలంలోని భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం(బీటీపీఎస్)ను సోమవారం జెన్కో సీఅండ్ఎండీ డి.ప్రభాకర్‌రావు సందర్శించి పరిశీలించారు. తొలుత ఆయన ప్లాంట్ నందు తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఆ తర్వాత సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను, మణుగూరు మండలంలో బీటీపీఎస్ రైల్వే ట్రాక్ లైన్ నిర్మాణ పనులు పరిశీలించారు. అనంతరం బీటీపీఎస్ నందు ఎంసీఆర్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. అందరూ కలిసి కట్టుగా పని చేసి సమిష్టి కృషితో విద్యుత్ రంగంలో ప్రగతిని అగ్రభాగాన నిలపాలన్నారు. జెన్కో డైరెక్టర్లు ఎం.సచ్చిదా నందం, లక్ష్మయ్య, అజయ్, టీఆర్‌కే రావు, వెంకటరాజ్యం, సీఈ బిచ్చన్న , పీవీ శ్రీనివాస్, రత్నాకర్, ఎస్ఈలు, డీఈలు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన పొంగులేటి శీనన్న సైన్యం సంబురాలు

*అశ్వాపురం,జూన్26,ప్రభాతవార్త.*



ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం న్యూఢిల్లీలో ఎఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్‌గాంధీతో జరిగిన సమావేశంలో జులై 2న ఖమ్మంలో నిర్వహించే బహిరంగసభలో కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు ప్రకటించడంతో శీనన్న సైన్యం సోమవారం సాయంత్రం ఎంపీపీ ముత్తినేని సుజాత ఆధ్వర్యంలో అశ్వాపురంలో టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా శీనన్న సైన్యం,అభిమానులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై మిఠాయిలు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

*పినపాక,జూన్26,ప్రభాతవార్త.*

విద్యుదాఘాతానికి ఇటీవల మరణించిన పినపాకకు చెందిన కొమరం రామచంద్రమూర్తి కుటుంబానికి సోమవారం గోపాలరావుపేటకు చెందిన ప్రవాస భారతీయుడు కూనారపు ప్రసాద్ తన కుటుంబ సభ్యులచేత 50కిలోల బియ్యం పంపించగా, వాటిని ఎంపీపీ గుమ్మడి గాంధీ చేతులమీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.మృతుని కుటుంబసభ్యులకు తోగ్గూడెం ఉపసర్పంచ్ బుసి శ్రీనివాసరావు వెయ్యి రూపాయల నగదును అందజేశారు.ఈ కార్య క్రమంలో పినపాక సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు,వార్డుసభ్యులు ఉడుగుల రామచంద్రు, ప్రవాస భారతీయుని కుటుంబసభ్యులు కూనారపు బక్కయ్య, రాములు, సత్యనారాయణ, గ్రామస్తులు కొత్త దామోదర్ గౌడ్,బండ మనోజ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు మండలంను జిల్లాగా అప్‌గ్రేడ్ చేయాలి

**-మణుగూరు తహసీల్దార్‌కు తారా ప్రసాద్ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26:*



మణుగూరు మండలంను జిల్లా కేంద్రంగా అప్ గ్రేడ్ చేయాలని, ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ నేనుసైతం సోషల్ రెస్పాన్సిబులిటీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు భూక్య తారాప్రసాద్ సోమవారం మణుగూరు తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రోహిత్, కెకె రావు, గౌసుద్దిన్, రవికుమార్, మహేష్, మున్నా, బ్రహ్మజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గ్రామాల్లో ఇంటింటికి బీజేపీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26:*



మణుగూరు మండలంలోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలు బుగ్గ, ఖమ్మంతోగు గ్రామాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిది యేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి డోర్ స్టిక్కర్, కరపత్రాలను ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంజా రామకృష్ణ, మందపాటి మురళీఎమోహన్‌రాజు, దాట్ల రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌ను సందర్శించిన జిల్లా బీసీ అసిస్టెంట్ అభివృద్ధి అధికారి

*అశ్వాపురం,జూన్26,ప్రభాతవార్త.*

భద్రాద్రికొత్తగూడెం జిల్లా వెనుకబడిన తరగతుల సహాయ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి సోమవారం అశ్వాపురంలోని వెనుకబడిన తరగతుల విద్యార్థుల వసతిగృహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించి,సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా వుండాలని వార్డెన్ టి.వి నర్సింహారావుకు తెలిపారు.అనంతరం వసతిగృహం ఆవరణలో మొక కలు నాటారు.ఈ కార్యక్రమంలో వసతిగృహం సిబ్బంది రమేష్,రాజురెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.




# ఇల్లెందు ఏరియాలో స్వచ్ఛత పక్వాడా-2023 నిర్వహణ



**ఇల్లెందు, (ప్రభాతవార్త) :** కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న చేయి చేయి కలుపుదాం స్వచ్ఛ ఉద్యమం చేపడదాం అనే నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్షోత్సవాలను పురస్కరించుకొని ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగని, జీఎం కార్యాలయం, జేకే కాలనీ, రొంపేడు గ్రామల్లో స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాషా కళా బృందంచే దృశ్య మాధ్యమం ద్వారా కార్యక్రమం నిర్వహించారు. ఇల్లెందు



ఏరియా జీఎం జాన్ ఆనంద్, సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్‌లు పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ ఒక గొప్ప కార్యక్రమం అని, స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో స్వచ్ఛత, పరిశుభ్రత ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లైతే మన ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా తమ గృహాలను, ఏవిధంగా శుభ్రంగా ఉంచుకుంటారో అదే విధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు పంజాల శ్రీనివాస్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్లు, మేనేజర్ పూర్ణచందర్, ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయరెడ్డి, డీవైపీఎం శ్రీహరి, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు రంగనాథ్, సేవా సెక్రటరీ విజయ, సులక్షణ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ మేనేజ్మెంట్ సిస్టమ్‌పై అవగాహన కార్యక్రమం



**ఇల్లెందు, (ప్రభాతవార్త) :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వైసీఓఏ క్లబ్‌లో సోమవారం కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ మేనేజ్మెంట్ సిస్టంపై అవగాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం డీజీఎం ఐటి హరిశంకర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వైద్య సదుపాయం, డైలీ అటెండెన్స్, సింగరేణి కాంటాక్ట్ ఎంప్లాయిస్ మేనేజ్మెంట్ సిస్టం అను వెబ్ అప్లికేషన్‌లో కలిగి ఉన్న విధివిధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాస్, డిప్యూటీ మేనేజర్ ఐటీ నాగ దీప్తి, డీవైపీఎం కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు ట్యాబ్‌ల పంపిణీ

**కామేపల్లి, జూన్ 26 (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు పాఠశాల విద్యను మరింత పటిష్టంగా అమలు చేయుటకు ప్రతి పాఠశాలకు ట్యాబ్లను అందజేశారు. మండలంలో అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు సోమవారం ప్రధానోపాధ్యాయులకు మండల విద్యా శాఖాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ ట్యాబ్ ద్వారా మధ్యాహ్న భోజన వివరాలు, విద్యార్థుల ప్రోగెస్ మార్కుల వివరాలను నమోదు చేయవలసి ఉంటుంది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, పొట్ల నాగేశ్వరరావు, కెటీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో దోమల మందు పిచికారి



**టేకులపల్లి, (ప్రభాతవార్త):** మండలంలోని మలేరియా ప్రభావిత గ్రామాలలో గృహము లోపల ఆల్ఫా సైపర్ మిత్రిన్ రసయానక మందు మొదటి రౌండ్ పిచికారిని మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ సోమవారం ప్రారంభించినట్లు తెలిపారు. మలేరియా కేసులు అధికంగా నమోదవుతున్న సంపత్‌నగర్ ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ఈ మందును రెండు సార్లు పిచికారి చేయడం జరుగుతుందని, ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించి వారంలో మంగళవారం, శుక్రవారం విధిగా డ్రైడే పాటించాలని, దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రతలు చేసుకోవడం ద్వారా దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగ రేణుక, ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ సత్యం, పల్లె దవాఖాన వైద్యురాలు శైలజ, సూపర్‌వైజర్ పోరండ్ల శ్రీనివాస్, హెల్త్ అసిటెంట్ ధనసరి రాంబాబు, ఏఎన్ఎంలు మానస, అరుణాదేవి, ఆశా కార్యకర్తలు, దొడ్ల సుగుణ, బోడ్రా లక్ష్మి, ఈసం బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



**టేకులపల్లి, (ప్రభాతవార్త):** పోడు భూములకు జూన్ 24 నుండి పట్టాలు ఇస్తామని విస్తృత ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రభుత్వం జూన్ 30వ తారీఖున ఇస్తామని పోడు రైతులను మభ్యపెడుతుందని సీపీఐ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్‌లు అన్నారు. సోమవారం మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. పోడు రైలుకు పట్టాలు ఇవ్వాలని లేని యెడల సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపతామని జిల్లా కమిటీ పిలుపులో భాగంగా 27 నుండి జూలై 8వరకు గ్రామాలలో పోడు భూముల పట్టాలపై జరుగు ఆందోళన కార్యక్రమాలకు పోడు రైతులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఆదేవిధంగా జూలై 8న ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిని పోడు రైతులందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు గుగులోత్ రాంచందర్, ధరావత్ వెంకన్న, రాయండ్ల కోటిలింగం, బానోత్ వెంకట్రాం, ఎట్టి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాధపూర్వకంగా కలిసిన జీఎం



**ఇల్లెందు, (ప్రభాతవార్త) :** సింగరేణి ఇల్లెందు ఏరియాలో నూతనంగా జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన జాన్ ఆనంద్ ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాధపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ఎస్టేట్ అధికారి మహేశ్వర్‌లు పాల్గొన్నారు.

# యువత మేలుకో.. మత్తు నుంచి తేరుకో..



**టేకులపల్లి, (ప్రభాతవార్త):** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సం సందర్భంగా టేకులపల్లి సీడీపీవో మంగతార అధ్యక్షతన హైస్కూల్ నందు సోమవారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా టేకులపల్లి సీఐ ఇంద్రసేనరెడ్డి మాట్లాడారు. పిల్లలు, యువత మాదకద్రవ్యాలకు బానిస అవుతుందని చిన్న వయస్సులోనే జీవితాలను నాశనం చేస్తున్నాయన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం సమాజానికి చాల నష్టంమని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం నానాటికి అధికమవుతున్నట్లు అధ్యయనంలో తెలుతుందని, ఇవి నిర్మూలన కలిగించాలని, పిల్లలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బోడ సరిత, గోలియాతండా సర్పంచ్ బోడ నిరోషా, హైస్కూల్ హెచ్ఎం బానోత్ భద్రు, టేకులపల్లి ప్రాజెక్టు సూపర్‌వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం



**టేకులపల్లి, (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో జరిగిన ప్రగతిశీల యువజన సంఘం ఎనిమిదవ జిల్లా మహాసభలో చింత నరసింహారావు, పరిశిక రవిలను జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సోమవారం తెలిపారు. ఉపాధ్యాక్షులుగా ముసలి సతీష్(వర్ర), సహాయ కార్యదర్శిగా మోతిలాల్(ఇల్లెందు), కోశాధికారిగా లాజర్(గుండాల)లతోపాటు 14మందితో కూడిన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ మహాసభలో భవిష్యత్తు కార్యక్రమాల తీర్మానాలకు ఆమోదించినట్లు తెలిపారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను యుద్ధ ప్రాతిపదికన భరినత చేయాలని, ఉద్యోగ క్యాలెండర్‌ని ప్రకటించాలని, కోచింగ్ పేరుతో దోచుకుంటున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వమే నిరుద్యోగులకు కోచింగులు ఇవ్వాలని, గ్రామ గ్రామాన నెలకొల్పిన మద్యం షాపులను రదునద చేయాలని, సామ్రాజ్యవాద విష సంస్కృతిని వ్యతిరేకిద్దామని, పాన్ గుట్కా, మసాలాలను నిషేదించాలని, గుట్కా ఫ్యాక్టరీలను ప్రభుత్వమే మూసివేయాలని తీర్మానించినట్లు తెలిపారు. జూలై 4,5వ తేదీలలో ఇల్లందులో జరిగే రాష్ట్ర 8వ మహాసభలను యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

# చేతి వృత్తి లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగకుండా చూడాలి

**టేకులపల్లి, (ప్రభాతవార్త):** కుల వృత్తుల్లో చేతి వృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చేతి వృత్తుల పథకంలో లబ్ధిదారుల ఎంపిక చేసే ప్రక్రియలో ఎటువంటి అవకతవకలు జరగకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎంపిక చేయాలని టేకులపల్లి మండల విశ్వబ్రాహ్మణ నాయకులు తౌడోజు భీక్షమయ్య, వజ్రాల పరిపూర్ణచారిలు సోమవారం అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేతి వృతిదారులకు ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన లక్ష రూపాయల పథకాన్ని ప్రకటించడం సంతోషకరమని అన్నారు. కుల వృత్తి చేసుకుంటు జీవనం సాగిస్తున్న అర్హులైన వారందరికి లక్ష రూపాయలు అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్క చేతి వృత్తి దారులకు ఈ పథకాన్ని అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు చిలకమర్రి రాంబ్రహ్మాచారి, ధర్మపురి జనార్ధనచారి, పర్వతపు ఉపేంద్రచారి, జూకంటి సందీప్, తౌడోజు గోకుల్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ట్యాబ్‌లు

## సులభతరం కానున్న పాఠశాల సమాచార నమోదు

*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఇఓ పి కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ప్రధానోపాధ్యాయులకు అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సాంకేతికత అందుబాటులోకి రావడంతో పాఠశాలల సమాచారం ఉన్నతాధికారులకు త్వరగా చేరుతుందని అంతేగాక సంబంధిత సమాచారం మేరకు పాఠశాలలకు అందించాల్సిన మౌలిక సదుపాయాలు పక్కాగా అందుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తూ పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందిస్తుందని అన్నారు. జిల్లా సెక్టోరియల్ అధికారి ఎన్ సతీష్ మాట్లాడుతూ యుడైస్‌ల అందించే సమాచారమే కీలకమని సరైన సమాచారాన్ని విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరుతో పాటు మధ్యాహ్న భజనం హాజరు వంటి వివరాలన్నీ ట్యాబ్‌ల ద్వారానే నమోదు చేయాలని అన్నారు. జిల్లాలోని 890 పాఠశాలలకు ఒక్కోటి చొప్పున, 160కు మించి అదనంగా విద్యార్థులు ఉన్న పాఠశాలలకు మరొకటి అదనంగా ట్యాబ్‌లు అందజేస్తామని తెలిపారు. ట్యాబ్‌లు ప్రధానోపాధ్యాయుల సమక్షంలోనే ఉండాలని పాఠశాలకు సంబంధించి ఇమెయిల్ ఐడితోనే లాగిన్ అవ్వాలని ట్యాబ్‌లను ఉపాధ్యాయులు అందరూ వినియోగించేలా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ జిల్లా కార్యాలయ ఫ్యాకల్టీ, అశ్వారావుపేట కాంప్లెక్స్ హెచ్‌ఎం సిహెచ్ నర్సింహారావు, జిల్లా టెక్నికల్ పర్సన్ మోహన్, బిఆర్‌ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, సిఆర్‌పిలు ప్రభాకరాచార్యులు, రామారావు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు




## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*అశ్వారావుపేట రూరల్, జూన్ 26 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నేడు(మంగళవారం) అశ్వారావుపేట పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. విస్తరణ పనుల్లో భాగంగా టౌన్ ఫీడర్‌లో ఉదయం 6గంటల నుండి 7.45గంటల వరకూ విద్యుత్ అంతరాయం ఉంటుందని పట్టణ వినియోగదారులు గమనించాలని పేర్కొన్నారు.

## తహాశీల్దార్‌కు రిటైర్డ్ పెన్షనర్‌ల వినతి



*అశ్వారావుపేట రూరల్, జూన్ 26 ప్రభాతవార్త:*

విశ్రాంత ఉద్యోగుల సంఘం పెన్షనర్‌ల సమస్యలపై సోమవారం తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ విల్సన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1వ పిఆర్‌సి సిఫార్సులకు అనుగుణంగా పెన్షనర్‌ల మూల పెన్షన్ నుండి 1శాతం మినహాయించి పూర్తిస్థాయిలో ఉచిత ఆరోగ్య పథకం అమలు పర్చాలని, 2వ పిఆర్‌సిని నియమించి 1.7.23నుండి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఆర్‌లను విడుదల చేయాలని, నెలల తరబడి ఇకుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని, ప్రతీనెల 1వ తేదీ పెన్షన్‌లు చెల్లించాలని తదితర సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పలువురు పాల్గొన్నారు.

## పాఠశాలలకు ట్యాబ్‌ల పంపిణీ



*దమ్మపేట, జూన్ 26 ప్రభాతవార్త:*

మండల పరిధిలో గల వివిధ ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు మండల విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా సెక్టోరియల్ అధికారి పర్యవేక్షణలో సోమవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన అతిథుల చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి సోయం ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని దీని ద్వారా పాఠశాలలకు సంబంధించిన రిపోర్టులు త్వరగా అందుతాయన్నారు. ఉపాధ్యాయులకు చాలావరకూ పనిభారం తగ్గుతుందని పేర్కొన్నారు. మండలంలోని మొత్తం 70పాఠశాలలకు గాను 66ట్యాబ్‌లు పంపిణీ చేయగా నాలుగు పాఠశాలల్లో 10కన్నా తక్కువగా విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. కాగా ఈ ట్యాబ్‌ల వాడకంపై జిల్లా సెక్టోరియల్ అదికారి సతీష్ కుమార్ ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ బి మోహన్, ఎంఇఓ కీసరి లక్ష్మి, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, దొడ్డాకుల రాజేశ్వరావు, నోడల్ ఆఫీసర్ పి జగపతి, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం చేస్తేనే బీఆర్‌ఎస్‌కు ఓట్లు

*నార్కట్‌పల్లి, జూన్ 26 ప్రభాతవార్త*

గత కొంత కాలంగా అమ్మనబోలు మరియు చుట్టుప్రక్కల 14 గ్రామాలను కలిపి గ్రామపంచాయితీలను కలిపి నూతన మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న అమ్మనబోలు మండల సాధన సమితి సభ్యులు సోమవారం అన్ని పార్టీల అధ్యక్షులతో మాట్లాడి నూతన మండలంగా ఏర్పాటు చేస్తేనే బీఆర్‌ఎస్‌కు ఓట్లు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.సోమవారం గ్రామ ప్రజలు అన్ని పార్టీల నాయకులతో ఈ మేరకు ప్రకటించారు.అమ్మనబోలు మండల కేంద్రంగా 14 గ్రామపంచాయితీలతో కూడిన మండలాన్ని ఏర్పాటు చేస్తేనే బీఆర్‌ఎస్‌కు ఓట్లు వేస్తామని తీర్మానించారు.

## మత్తు పదార్థాలకు బానిస కావద్దు



*అన్నపురెడ్డిపల్లి, జూన్ 26, ప్రభాతవార్త*

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలనా వారోత్సవాలలో భాగంగా తెలంగాణా ప్రభుత్వం "మిషన్‌పరివర్తన" అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని సిడిపిఓ నిర్మాలాజ్యోతి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండలకేంద్రంలో మత్తు పదార్ధాల వినియోగం పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్ధాల వల్ల రోగనిరోదక శక్తిక్షీణిస్తుందని, మత్తు పదార్ధాలకు బానిసైన వారు అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని, కుటుంబంలోకలహాలు, సమాజంలో గౌరవం కోల్పోవటం, తీవ్ర వత్తిడిచే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఏర్పడతాయన్నారు.మత్తు పదార్ధాలు పండించటం, రవాణా చేయటం, వినియోగించటం చట్ట ప్రకారం నేరమని, ఇలాంటి వారికి జరీమానాతో పాటు జైలుశిక్ష కూడా విధించ బడుతుందన్నారు. చదుకున్న ప్రతి ఒక్కరూ మత్తుపదార్ధాల వల్లకలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు గంగాజలం, అరుణ అంగన్‌వాడీ టీచర్లు భారతి, శ్రీదేవి, నిర్మల, పద్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణభయం ఉంది రక్షించండి

*డోర్నకల్, జూన్26, ప్రభాతవార్త*

తనకు తన భూమి గెట్టురైతు వాంకుడోతు ధర్మ, రమేష్‌లతో ప్రాణభయం ఉందని మండలంలోని మాన్యతండాకు చెందిన వాంకుడోతు లక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. తన ఆరు ఏకరాల పామాయిల్ తోట పక్కగెట్టు రైతు ధర్మ, రమేష్‌లు కలసి హద్దులను కూల్చి తనను భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని గతంలో పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. విచారణ జరిపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆమె వెడుకుంటుంది.

## గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలి



*కురవి, జూన్26, ప్రభాతవార్త*

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేధిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌డి ఖాజా డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. వికలాంగులకు రిజర్వేషన్ కల్పించకుండా విడుదల చేసిన జీవో 25ను రద్దుచేయాలన్నారు. ఈ జీవోలో వికలాంగుల రిజర్వేషన్‌పై ప్రసక్తె లేదని వెంటనే జీవోను సవరిస్తూ వికలాంగులకు రిజర్వేషన్ అమలయ్యేలా కృషిచేయాలన్నారు. 2016వికలంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల్లో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ కేటాంచాలని ఉన్నా దాన్ని లెక్కచేయకుండా వికలాంగులకు రాష్ట్రప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. వికలాంగుల సంక్షేమశాఖ డైరెక్టర్ నిర్లక్ష్యం వికలాంగుల పాలిట శాపంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులకు ప్రభుత్వమే ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రామయ్య, మల్లయ్య, కొమర సుశీల, ఒరిగంటి శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు



*మహబూబాబాద్, జూన్26, ప్రభాతవార్త*

యువత మాధక ద్రవ్యాలకు బానిస కావోద్దని జెడ్పీసీఈవో రమాదేవి అన్నారు. సోమవారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రపంచ మాదక ద్రవ్య నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళ శిశుసంక్షేమ శాఖ ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. గత 36సంవత్సరాలుగా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మాదక ద్రవ్యాలను ప్రొత్సహిస్తే చట్టపరంగా శిక్షార్హులవుతారన్నారు. మంచి మార్గాల్లో నడిచి చెడు అలవాట్లకు ప్రేరేపితులు కాకుండా యువత తమ జీవితాల్లో మంచి నడవడికను పెంపొందించుకోవాలన్నారు. అనంతరం మాదక ద్రవ్యాలపై మిషన్ పరివర్తన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# వైరాలో ర్యాలీ, మానవహారం



వైరా,జూన్26,(ప్రభాతవార్త):

వైరా మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం సందర్భంగా వైరా పోలీస్ డివిజన్ పరిధిలో విద్యార్థులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి రెహమాన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం ద్వారా మత్తు పదార్థాలకు బానిసలుగా మారి చట్టవిరుద్ధ కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, యువత వారి జీవితాన్ని కోల్పోతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యాసంస్థల యాజమాన్యాలకు విద్యార్థుల ప్రవర్తన పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి చెడు వ్యసనాలు కార్యక్రమాలకు పాల్పడుతున్న పోలీసులకు సమాచారం అందించాలని, మాదకద్రవ్యాల వాడకం పట్ల ప్రజలు చైతన్యవంతులు కావాలని, వైరా పట్టణ పరిసర ప్రాంతాల్లో నిర్మానుష ప్రదేశాల్లో గాని, బహిరంగ ప్రదేశాల్లో గాని, ధూమపానం చేసే యువకులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, వైరా సబ్‌డివిజన్ పరిధిలో ఎలాంటి మాదకద్రవ్యాల అమ్మకాలు తావు ఇవ్వమని, అలాంటి వారిపై ఎవరికి సమాచారం ఉన్న పోలీసులు అందించాలని, అవాంఛనీయ సంఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని సూచించారు. అదేవిధంగా గంజాయి అక్రమ రవాణా చేసే వ్యక్తులపై కేసులు పెడుతున్నామని, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావద్దని, భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే నేటి విద్యార్థులే ఆదర్శవంతంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా సిఐ సురేష్, వైరా ఎస్సై మేడా ప్రసాద్, విద్యార్థులు, పోలీస్ ఎక్సైజ్‌శాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి



వైరా,జూన్26,(ప్రభాతవార్త):

వైరా మండలంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వైరా తహశీల్దార్ కార్యాలయం వదనద సోమవారం నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సితో పాటు పలు సమస్యలను పరిష్కరించడం లేదని, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన అలవెన్స్‌లను ప్రక్కన పెట్టారని, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వసతులు కల్పించాలని, ఇప్పటికే ఎంతోమంది పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారని, తమ ఇబ్బందులను పరిష్కరించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి సత్యనారాయణ, టివి.కృష్ణయ్యసూరి, పైడిపల్లి శరత్‌బాబు, వల్లా క్రిష్టారావు, నడిపల్లి పెంటయ్య, శ్రీనివాసరెడినద, రాంబాబు, సూర్యం, సత్యనారాయణ, నర్సింహారావు, చింతోజు నాగేశ్వరరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా తహశీల్దార్‌గా జగదీశ్వరప్రసాద్

వైరా,జూన్26,(ప్రభాతవార్త):



వైరా తహశీల్దార్‌గా జగదీశ్వరప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. వైరాలో ఇప్పటివరకు పనిచేసిన నారపోగు అరుణ బదిలీపై కలెక్టరేట్‌కు వెళ్లారు. ఖమ్మం ఆర్‌డివో ఆఫీస్ నుంచి నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ జగదీశ్వరప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. నూతన తహశీల్దార్‌కు ఆర్ఐలు, పలువురు రెవెన్యూ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోండి

కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 26



తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థులకు కెమిస్ట్రీ బోధించేందుకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. కారేపల్లిలో గల కళాశాలలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు కెమిస్ట్రీ బోధించేందుకు బిఇడి అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తు చేయాలని ఆసక్తి గల అభ్యర్థులు సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో కారేపల్లి మైనార్టీ గురుకుల కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం సూచించిన వేతనంపై పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు

## ఫొటోగ్రాఫర్ల సంఘం మండల కార్యదర్శిగా అశోక్



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 26

ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం సింగరేణి మండల కార్యదర్శిగా బోడ అశోక్‌ను నియమించారు. ఫోటోగ్రఫీ కుటుంబ భరోసా కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు ఆదినారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శిగా బోడ అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ సంఘం తనపై ఉంచిన నమ్మకంతో ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సాధనకోసం పనిచేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలు ఫోటోగ్రాఫర్లకు వర్తింపచేయాలని కొన్ని సంవత్సరాలుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నవారికి పెన్షన్ సౌకర్యంతోపాటు గృహలక్ష్మీ పథకం ద్వారా స్వంత ఇంటి కలను నెరవేర్చాలని కోరారు. అదేవిధంగా ఫోటోగ్రఫీకి సంబంధించి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని బ్యాంకుల ద్వారా ఫోటోగ్రాఫర్లకు సబ్సిడీపై ఋణసౌకర్యం కల్పించాలని కోరారు.

## గేటుకారేపల్లిలో దేవాలయ భూముల సర్వే



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 26

సింగరేణి మండలం గేటుకారేపల్లి పరిసరగ్రామాలలోని దేవాలయ భూములను సోమవారం దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ కొత్తగూడెం డివిజన్ ఇన్స్‌పెక్టర్ బేల్‌సింగ్ పర్యవేక్షణలో భూముల సర్వే నిర్వహించారు. ఈ ప్రాంతంలో గల రైతుల భూములను కొలుస్తూ కౌలత రాళ్ళలేని చోట రాళ్ళ పాతిస్తూ డిమార్కేషన్ చేస్తూ ఎంజేయ్‌మెంట్ సర్వే నిర్వహించారు ప్రధానంగా కొందరు కౌలు రైతులు కొన్ని సంవత్సరాలుగా కౌలు చెల్లించటం లేదని సంబంధిత రైతులు ఈ నెలాఖరులోగా బకాయిలు చెల్లించాలని ఇన్స్‌పెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఇవో వేణుగోపాలాచార్యులు,సిబ్బంది సాయికుమార్,మూడు మోహన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పఠనోత్సవం

నడిగూడెం, జూన్ 26 ప్రభాతవార్త

విద్యార్థులు ధారాళంగా చదవాలనే ఉద్దేశ్యంతో పఠనోత్సవ కార్యక్రమాన్ని విద్యాశాఖ ప్రవేశపెట్టింది. సోమవారం తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పఠనోత్సవాన్ని నిర్వహించారు. పలు పాఠశాలల్లో కార్య క్రమాన్ని చేపట్టారు. సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య మాట్లాడుతూ నేర్చుకున్న పాఠాలను ప్రతి విద్యార్థి ధారాళంగా చదవాలన్నారు. చదవడం రాకపోతే నష్టపోతారన్నారు. ఉపాధ్యాయులు ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శరత్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## సంధ్యక్కపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలి



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 26

సిపిఐ-న్యూడెమోక్రసీకి చెందిన సంధ్యక్కపై అక్రమంగా బనాయించిన కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆ పార్టీ మండల కార్యదర్శి గుగులోతు తేజానాయక్ అన్నారు. కారేపల్లిలో ఎన్‌డి చంద్రన్న వర్గం ఆధ్వర్యంలో యుఎపిఎ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ గోడపత్రికను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పివోడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి. సంధ్యతోపాటు 156 మందిపై ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు కుట్రతో పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పనిచేసి సంధ్యక్క మహిళా హక్కుల కోసం ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు నేటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల వేళ మరో మారు ప్రజలను మోసం చేసేందుకు ముందుకు వస్తుందన్నారు. సిఎం కెసిఆర్ ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులపై ఉపా కేసు ఎత్తివేస్తూ డిజిపికి ఆదేశాలు ఇచ్చినట్లుగా వార్తలొచ్చాయని అన్నారు తీరా చూస్తే కేవలం ఆరుగురిని మాత్రమే తొలగించి మిగిలిన వారిపై కేసు విచారణ కొనసాగిస్తున్నట్లు ములుగు ఎస్‌పి ప్రకటించినట్లు చెప్పారు అందరిపైన అన్నికేసులను బేషరతుగా ఎత్తివేయాలని ఎన్‌డి డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేతలు రావుల నాగేశ్వరరావు, పి సత్తిరెడ్డి, దారావత్ సక్రునాయక్, నక్క సురేష్, వెంకటేష్, కుమార్, అబ్దుల్లా, వినిత్, పాషా, జాని తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు సరితకు సన్మానం



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 26

టిఎల్‌ఎం బోధన అభ్యాసన సామర్థ్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాటిమీద గుంపు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు సరితను సోమవారం మండల విద్యాశాఖాధికారి జయరాజు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవల ఖమ్మం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాల నుండి టిఎల్‌ఎం తయారుచేసి జిల్లా స్థాయిలో ప్రతిభను కనబరిచిన వారికి మంత్రి అజయ్‌కుమార్, కలెక్టర్ విపి గౌతమ్ బహుమతి ప్రధానం చేసారు మండల విద్యాశాఖ తరపున సరితను సన్మానించిన ఎంఇఓ మాట్లాడుతూ విద్యార్థులకు సులభరీతిలో బోధన జరిగేలా టిఎల్‌ఎం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సమయపాలన పాటిస్తూ విద్యార్థుల పట్ల స్నేహపూర్వక వాతావరణంలో బోధన జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయసంఘాల నాయకులు బీ మంగ్యానాయక్, అజ్మీర వీరునాయక్, కేశవరావు, గుత్తా శ్రీనివాస్, నాగేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షాహు మహరాజ్ జయంతి

చిట్యాల, జూన్ 26 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో సాహు మహరాజు 149వ జయంతి ఉత్సవాలను బిఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాహు మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గ్యార శేఖర్, జిట్టా నరసింహరాజు, పాల భవాని, ఉండ్రాతి ఎల్లయ్య, గాదె ఎల్లేష్, సుక్క నర్సింహ, బోయ అభినవ్, జిట్ట లింగస్వామి, నకిరేకంటి శేఖర్ తదితరులు ఉన్నారు.

## తెలగారంలో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ



*తల్లాడ, జూన్ 26, ప్రభాతవార్త*

మండల పరిధిలోని తెలగారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహాలను సోమవారం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయర్యలు ఆవిష్కరించారు. ఎంఆర్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, వైరా ఎంపిడిఓ శ్రీదేవి, గ్రామ సర్పంచ్ తేళ్ళూరి కృష్ణయ్య, వీడీసీ చైర్మన్ మువ్వా మురళీధరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కేతినేని చలపతిరావు, ఎంఆర్‌పిఎస్ నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు



*చిట్యాల, జూన్ 26 ప్రభాతవార్త*

మున్సిపాలిటీలోని సాయి ద్వారకాపురి కాలనీకి చెందిన సంగిశెట్టి సహదేవులు కుమార్తె మిర్యాల స్వాతి ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చింది. గత వారం హైద్రాబాద్, బంజారాహిల్స్‌లోని ఫెర్నాండెజ్ ఆసుపత్రిలో డెలివరీ కాగా చిన్నారులను ఆసుప త్రి వారు ఎన్‌ఐసీయులో అబ్జర్వేషన్‌లో ఉంచారు. కాగా సోమవారం తల్లి, ముగ్గురు పిల్లలతో చిట్యాలలోని అమ్మగారిల్లు చేరుకుంది.

## సమస్యల పరిష్కారానికి వినతి

*చిట్యాల, జూన్ 26 ప్రభాతవార్త*



రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం చిట్యాల మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ సమస్యల సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రికి విన న్నవించుటకు చిట్యాల తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం గౌరవాధ్యక్షుడు వీరమల్ల లింగయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు వేలిపల్లి సుదర్శన్ గుప్త, కందిమళ్ల కృష్ణారెడి డ, కోశాధికారి కె. నారాయణరావు, సుధాకర్‌రావు, పిశాటి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

*చిట్యాల, జూన్ 26 ప్రభాతవార్త*

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ అవిశెట్టి శంకరయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో సోమవారం తహసీల్దార్ జె. శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. చిట్యాల, గుండ్రాంపల్లి, వట్టిమర్తి గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తి చేసి పేదలకు అందజేయాలని కోరారు. అదే విధంగా చిన్నకాపర్తి, నేరడ, ఉరుమడ్ల తదితర గ్రామాల్లో ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం భూమి కొనుగోలు చేసినా పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. వెంటనే పేదలకు పంపిణీ చేయకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ు కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహ, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, దూడల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు ట్యాబ్‌లు పంపిణి



*కల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని 48 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు సోమవారం మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు సోమవారం ట్యాబ్‌లు పంపిణి చేశారు. ఈ ట్యాబ్‌లలో ఆన్‌లైన్‌లో ద్వారా విద్యార్థుల ప్రగతి అభివృద్ధి, ఎత్తు, ఆరోగ్య, విద్య, అభివృద్ధి తరగతి వివరాలు, తొలిమెట్టు మధ్యాహ్న భోజనం తదితర అంశాలను ట్యాబ్ ద్వారా ఆన్‌లైన్‌లో అనుసంధానం చేసుకునేందుకు ఈ ట్యాబ్‌లను ఉపయోగించుకోవాలని ఎంఈఓ దామోదర్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సిఆర్పీలు, విద్యాకమిటీలు తదితరులు పాల్గొన్నారు.

## స్థలం లేని పేదవారికి స్థలం, ఇల్లు కల్పించాలి



*పెనుబల్లి, జూన్ 26, ప్రభాతవార్త*

ఇళ్ళ స్థలం లేని పేదవారికి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మాచర్ల భారతి అన్నారు. సిపిఎం పార్టీ పెనుబల్లి మండల జనరల్ బాడీ సమావేశం సోమవారం మండల నాయకులు కండి సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం ఇస్తామని ప్రకటించడం, ఇంటి నిర్మాణం కోసం ఇవి ఏ మేరకు సరిపోతాయని ఆమె పేర్కొన్నారు. స్థలం లేని నిరుపేద కుటుంబాలకు జాగా లేకుండా గృహలక్ష్మి పథకం ఏ రకంగా అమలు జరుపుతారని ప్రశ్నించారు. గ్రామాల్లో కుటుంబాలు నానాటికి పెరుగుతున్నా నేటికీ ఒక ఇళ్ళ స్థలం కూడా ప్రభుత్వం కేటాయించకపోవడం శోచనీయం అన్నారు. డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మించి పేదలకు కేటాయించాలని ఆమె డిమాడ్ చేశారు. మండలంలో పోడు భూమి చేసుకున్న ప్రతి కుటుంబానికి పాస్‌పుస్తకం అందజేసి, రైతుబంధు వర్తించేలా చూడాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామి పథకం వ్యవసాయంతో అనుసంధానం చేసి 200 రోజులు పని కల్పించాలని, కనీస వేతనం అమలుచేయాలని అన్నారు. జులై మొదటి వారం నుండి నియోజకవర్గంలో రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని వాటిని జయప్రదం చేసేందుకు పార్టీ కార్యకర్తలు కార్యాచరణ ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, చలమాల నరసింహారావు, గుడిమెట్ల బాబు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పోడు పట్టాలు రాని రైతులకు పట్టాలివ్వండి



*పెనుబల్లి, జూన్ 26, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లింగగూడెం, గట్టుగూడెం గ్రామాల్లో పోడు పట్టాలు రాని రైతులకు పట్టాలివ్వాలని సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు బాగం హేమంతరావు పోటు ప్రసాద్‌తో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కారక్రమంలో లింగగూడెం గ్రామ పోడు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తా



*కల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త*

అన్ని వేళలా అండగా ఉండి జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తానని వరుసగా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కల్లూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉబ్బన ప్రభాకరరావు తెలిపారు. సోమవారం కల్లూరులో అంబేద్కర్ నగర్ జేపి డ్రైవింగ్ స్కూల్ ఆఫీస్ నందు కాకిత రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఉబ్బన ప్రభాకరరావును నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందు ప్రెస్‌క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తానని, అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు. నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ కమిటీలో ఉపాధ్యక్షులుగా కాకిత రామారావు (వార్త), జనరల్ సెక్రటరిగా వేము రాంబాబు (ప్రజాపక్షం), కోశాధికారిగా వర్మరావు (నవ భూమి), సహాయ కార్యదర్శిగా భూక్య శ్రీనివాసరావు (విశాలాంధ్ర), ప్రచార కార్యదర్శిగా వినుకొండ శ్రీనివాసరావు (సూర్య), గౌరవ సలహాదారులుగా బలరాం (ఈనాడు), కార్యవర్గ సభ్యులుగా నంద్యాల అనిల్‌కుమార్ (దిశ), కామా క్రాంతి కుమార్ (6 టివి), ఖమ్మంపాటి మల్లేశ్వరరావు (సూర్య)లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన ఉబ్బన ప్రభాకరరావును కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## వివాదాస్పదమైన షాదీఖానా నిర్మాణ స్థలం



*కల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త*

కల్లూరులో మసీద్ వెంబడి ఉన్న స్థలం వివాదాస్పదంగా మారింది. ఆ స్థలం మాదే అంటూ మాది అంటూ ఇరువురికి మధ్య వాదోపవాదాలు జరిగాయి. 1960 నుంచి 14 కుంటల స్థలం గ్రామపంచాయితీ కార్యాలయంలో అటవీశాఖ పేరున ఫారెస్ట్ సెక్షన్ ఆఫీస్ పేరున నమోదై ఉందని, 2018లో భూ సర్వేచేసిన సమయంలో కూడా తమ పేరున నమోదై ఉందని, సరిహద్దుల వారు కూడా ఫారెస్ట్ భూమి అని చెబుతున్నారని పేర్కొన్నారు. అదే విధంగా ముస్లిం మైనార్టి కమిటీ వారు కూడా ఈ స్థలం గ్రామకంతం భూమిని 1955లో వెటర్నరి ప్రభుత్వ ఆసుపత్రి, యునాని ఆసుపత్రి ఉన్నాయని హకీం హలీం గ్రామకంతం భూమిని వదిలిపెట్టి వెళ్ళారని అప్పటినుంచి మా పరిధిలోనే ఉందని మైనార్టి కమిటీ వారు తెలిపారరు. ఈ విధంగా మాదంటే మాదని వాదోపవాదాలు జరుగుతున్న సమయంలో కల్లరు ఎస్సై రఘు జోక్యంతో వివాదం సద్దుమణిగింది. ఈ విషయమై తహశీల్దార్ బాబ్జి ప్రసాద్‌ను వివరణ కోరగా ఆ భూమి గ్రామకంతం అని దానిని షాదీఖానా నిర్మాణానికి ఆర్డిఓ ఆదేశాలతో ఏడు కుంటల స్థలం కేటాయించామని పేర్కొన్నారు. వారి వద్ద ఎలాంటి ఆధారాలున్నా సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేంజర్ అరవింద్, అధికారులు నాగమణి, సిబ్బంది రవిబాబు, అజామల్లి, రైతు సమన్వయ సమితి సభ్యులు పసుమర్తి చందర్‌రావు, ముస్లిం పెద్దలు సైదల్లి, ఇమామ్, కోఆప్షన్ సభ్యులు కమ్లి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉధృతం

నేలకొండపల్లి, జూన్ 26 (ప్రభాతవార్త):

ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి అయిదేళ్ళు గడుస్తున్నా నేటి వరకు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సిపిఎం పార్టీ జండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అంతకు ముందు స్థానిక రావెళ్ళ భవన్ నుంచి వారు నినాదాలు చేస్తూ మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం నాయకులు,



లబ్దిదారులు మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వినతిపత్రాలను అందచేసారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, రేషన్‌కార్డులు, పెన్షన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు, రైతు రుణమాఫీ వంటి అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన చెప్పారు. వేలాది మంది పేద ప్రజలు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు రాక, సొంత స్థలాలు లేక అద్దె ఇళ్ళల్లో ఉంటూ అనేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వంఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజల సమస్యలను తక్షణమే



పరిష్కరించాలని లేని యెడల ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, మండల నాయకులు రచ్చ నర్సింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, దుగ్గి వెంకటేశ్వర్లు, మారుతి కొండలరావు, శీలం అప్పారావు, దేగల వెంకటేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, షేక్.లాల్‌పాషా, మీగడ లింగరాజు, అడపాల రమణ, వెంకట్రావమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గోదాం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

హుజూర్‌నగర్ జూన్ 26 (ప్రభాతవార్త)

మండలంలోని వేపలసింగారం గ్రామంలో రూ.38లక్షల వ్యయంతో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంనిర్మాణ పనులను ఎంపిటిసి ముడెం గోపిరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ ఊరె రాధాకృష్ణతో కలిసి హుజూర్‌నగర్ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వంగా పని చేస్తుందన్నారు. రైతుల కోసం ధాన్యం కొనుగోలుకేంద్రాల ఏర్పాటు, 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయ ట్రాక్టర్లపై పన్ను రద్దు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతాంగానికి క్రాప్‌లోన్స్ తోపాటు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలనుమంజూరు చేయించారని అన్నారు. వేపలసింగారం గ్రామంలో ఎమ్మెల్యే శానంపూడి సహకారంతో నిర్మిస్తున్న గోదాం నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి



చేయాలని సూచించారు. భవిష్యత్‌లో సహకార సంఘం చేపట్టే అన్ని అభివృద్ధి కార్య క్రమాలకు ఎమ్మెల్యే తోడ్పాటు తప్పక ఉంటుందని జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ సారెడ్డి సీతారాంరెడ్డి, సీఈవో చీకూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

మఠంపల్లి జూన్ 26 (ప్రభాతవార్త)

అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇంటి స్థలాలను మంజూరు చేయాలని సోమవారం పలువురు జర్నలిస్టులు తహసిల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సుజీత్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టులది ప్రముఖమైన పాత్ర అని, జర్నలిస్టుల సేవలు మరువ లేనివని, ఎన్నో సంవత్సరాలుగా పత్రికారంగంలో పని చేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి వారికిఇంటి స్థలాలను కేటాయించాలని కోరారు. ఎటువంటి జీత భత్యాలు లేకుండా ప్రజాసేవ



కోసం పని చేస్తున్న వారికి వెంటనే ఇంటి స్థలాలు కేటాయించే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో వస్కుల రామయ్య, రవీందర్‌నాయక్, పాండునాయక్, శివారెడ్డి, సుధాకర్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కొడుకును చూడడానికి వచ్చి తిరిగిరాని లోకాలకు వెళ్ళిన తల్లి

నార్కట్‌పల్లి, జూన్ 26 (ప్రభాతవార్త)

గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న తన కుమారుడిని చూసి తిరుగు ప్రయాణంలో ప్రమాదవశాత్తు ప్రాణాలుకోల్పోయిన సంఘటన సోమవారం మండలంలోని అదంకి నార్కట్‌పల్లి హైవేపై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిరుగమలగిరి గ్రామానికి చెందిన బొడ్డు రమణ(30) భర్త విజయ్ కుమార్ నార్కట్‌పల్లి అద్దంకి హైవేపై గల గురుకుల పాఠశాలలో చదువుతున్న తన కుమారుడిని చూడటానికి వెళ్ళి తిరిగి తన స్వగ్రామానికి వెళ్ళడానికి రోడ్డు దాటుతుండగా నల్లగొండ నుండి వస్తున్న లారీ ఆమెను ఢీకొట్టగా రమణ అక్కడికక్కడే మృతి చెందగా ఆమె చేతిలో ఉన్న పాలు తాగే సంవత్సరం కూతురు స్వల్పగాయాలపాలయ్యింది. స్థానికులు వెంటనే స్పందించి చిన్నారిని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నార్కట్‌పల్లి ఎస్సై సైదాబాబు తెలిపారు.

# ప్రమాదవశాత్తు యువకుని మృతి

నార్కట్‌పల్లి, జూన్ 26 (ప్రభాతవార్త)

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లికి చెందిన ఏళ్ళ మల్లేషం కుమారుడు ఏళ్ళ శివ ప్రమాదవశాత్తు లింగోటం చెరువులో తన స్కూటీతో సహ పడిపోయి ఈత రాకపోవడంతో నీటిలో మునిగి చనిపోయినట్లు ప్రాథమిక విచారణలో తెలిసినట్లు పోలీసులు తెలిపారు. తదుపరి కేసు నమోదు చేసుకుని విచారణ జరుపనున్నట్లు నార్కట్‌పల్లి ఎస్సై సైదాబాబు తెలిపారు.

# భూనిర్వాసితులకు చెక్కుల పంపిణీ

నార్కట్‌పల్లి, జూన్ 26 (ప్రభాతవార్త)

బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాలువ తవ్వకాల్లో భూములు కోల్పోతున్న 22 మంది బ్రాహ్మణ వెల్లెంల మరియు యల్లారెడ్డిగూడెం గ్రామాల రైతులకు సోమవారం నార్కట్‌పల్లి తహశిల్దార్ కార్యాలయంలో తహశిల్దార్, నాయబ్ తహశిల్దార్‌ల చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.




# యూనిట్ ఆఫ్ మాల మండల కమిటీ అధ్యక్షుడుగా మధు ఎన్నిక



నేలకొండపల్లి, జూన్ 26 (ప్రభాతవార్త):

యూనిట్ ఆఫ్ మాల నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షుడుగా చెన్నారం గ్రామంకు చెందిన అవుత మధు ఎన్నికైనారు. సోమవారం నేలకొండపల్లి నందు యూనిట్ ఆఫ్ మాల జిల్లా అధ్యక్షుడు కందుల ఉపేందర్ ఆధ్వర్యంలో యూనిట్ ఆఫ్ మాల మండల కమిటీ సమావేశం జరిగింది. యూనిట్ ఆఫ్ మాల స్థాపించి ఏడాది దాటి రెండవ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా యానివర్సరీ నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ ప్రధాన కార్యదర్శిగా అనంతనగర్ గ్రామంకు చెందిన కర్ల అశోక్, గౌరవాధ్యక్షులుగా చెన్నారం గ్రామంకు చెందిన గంటెల శ్రీనుదాసు, సోషల్ మీడియా కార్యదర్శిగా సలవాది వెంకటరత్నం ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఆఫ్ మాల జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు, స్టీరింగ్ కమిటీ సభ్యులు గులగుట్ట యల్లయ్య, చిలకబత్తిన కనకయ్య, మేడికొండ శౌరి, యూనిట్ ఆఫ్ మాల జిల్లా నాయకులు జంగం లక్ష్మీనారాయణ, మండల నాయకులు బందెల ప్రసాదు, నూతతోటి వీరబాబు, అగస్టిన్, పుల్లయ్య, బిందె వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీపీసీ డిప్యూటి మేనేజర్‌గా పదోన్నతి పొందిన కుమార్‌బాబు

కామేపల్లి, జూన్ 26 (ప్రభాతవార్త):



కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన ఇస్లావత్ కుమార్‌బాబు కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌లో డిప్యూటీ మేనేజర్‌గా పదోన్నతి పొందారు. ప్రతిష్టాత్మక విద్యా సంస్థ ఐఐటీ ధన్‌బాద్‌లో ఎంటెక్ పూర్తి చేసి 2018 డిసెంబర్ గేట్ పరీక్షల్లో మంచి మార్కులతో పాసై ఎన్‌టీపీసీ లో అసిస్టెంట్ మేనేజర్‌గా జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యోగంలో చేరారు. కాగా కుమార్ బాబుకు పదోన్నతి లభించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, గ్రామస్తులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు.

# గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలి

కామేపల్లి, జూన్ 26 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల న్యాయమైన సమస్యలను సత్వరమే పరిష్కరించి చిత్తశుద్దిని చాటుకోవాలని గీత కార్మికుల సంఘం మండల ప్రతినిధి నరాటి చంద్రమోహన్ డిమాండ్ చేశారు. కామేపల్లి మండలం కొత్త లింగాలలో సోమవారం నిర్వహించిన గీత కార్మికులు, గౌడ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి గీత కార్మికుడు పడి మరణిస్తే రూ.10లక్షలు ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని, ప్రతి గ్రామంలో తాటిచెట్ల పెంపకం కోసం 5ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వమే నీరాన్ని కొనుగోలు చేయాలని, ప్రతి గౌడ్‌కి తాటిచెట్టు ఎక్కే యంత్రాలని ఉచితంగా పంపిణీ చేయాలని, గౌడ కులస్తుల బిడ్డలకు ఉచితంగా ఎల్‌కెజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలన్నారు. గౌడ కులస్తుల ఆడబిడ్డలకు స్కూటీలు ఉచితంగా ఇవ్వాలని కామేపల్లి మండలం గౌడ సంఘం పక్షాన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణులయ్యేలా చూడాలి

**-అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు**

**-టెలీకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర గురుకులం ప్రిన్సిపాల్ సెక్రెటరీ రోనాల్డ్ రోస్**

భద్రాచలం ప్రభాతవార్త:



గురుకుల కళాశాలలు, పాఠశాలలు, డిగ్రీ కళాశాలలు, ప్రారంభమైనందున విద్యార్థులందరూ నూరు శాతం హాజరయ్యేలా సంబంధిత ఆర్సిఓలు, ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలందరికీ వసతి సౌకర్యాలు విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర గురుకులం ప్రిన్సిపాల్ సెక్రెటరీ రోనాల్డ్ రోస్ అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి జూమ్ మీటింగ్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ గురుకులం ఆధ్వర్యంలో నడపబడుతున్న డిగ్రీ కళాశాలలు జూనియర్ కాలేజీలు పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి 100% హాజరయ్యేలా చూడాలని, పిల్లలందరికీ టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ పంపిణీ చేయాలని, ఏదైనా కళాశాలలో ఉపాధ్యాయుల కొరత ఉంటే వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు పంపించాలని, అలాగే ప్రతి కళాశాలలో, పాఠశాలలో, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని, పాఠశాలలకు సరఫరా చేసే ఆహార వస్తువులు కాస్మోటిక్ సామాన్ల కొరకు టెండర్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని, పాఠశాలల్లో ఉన్న ఆర్వో ప్లాంట్లు సక్రమంగా నడిచే విధంగా చూడాలని, ఎక్కడైనా రిపేర్లు ఉంటే వెంటనే చేయించాలని, విద్యార్థులకు మాత్రం ఎటువంటి అసౌకర్యం కలగకూడదని, వాళ్లకు సంబంధించిన యూనిఫాం, ప్లేట్స్, గ్లాస్, ట్రంక్ బాక్స్, క్రీడా సామాగ్రి అందజేయాలని, వర్షాకాలం ప్రారంభమైనందున ప్రతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వారికి వైద్య పరీక్షలు చేయించి తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. గిరిజన విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా తప్పకుండా గురుకుల పాఠశాలలో చేరే విధంగా సంబంధిత ఆర్సిఓలు, ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పి పాఠశాలల్లో చేరే విధంగా చూడాలని అన్నారు. రీజియన్‌లోని గురుకుల కళాశాల, డిగ్రీ కళాశాల, పాఠశాలల్లో విద్యార్థులు హాజరు శాతం 100% ఉందని, ఉపాధ్యాయులు లేని చోట వేరే వారిని తాత్కాలికంగా సర్దుబాటు చేశామని, పిల్లలకు వాళ్లకు సంబంధించిన మెటీరియల్ అన్ని పంపిణీ చేశామని, టెండర్ ప్రక్రియ ప్రారంభించి ఫుడ్ ప్రొవిజన్ సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని, ఆర్సిఓ డేవిడ్‌రాజ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీకి వివరించారు. ఈ కార్యక్రమంలో గురుకులం సెల్ పర్యవేక్షకుడు నరేందర్, చంటి తదితరులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## ఆరోగ్య కార్యకర్తను సన్మానించిన కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, జూన్ 26 - ప్రభాతవార్త:

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ ఫ్లారెన్స్ నైటింగేల్ అవార్డు గ్రహీతగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికై అవార్డు స్వీకరించినందుకు జిల్లాలోని యర్రగుంట పీహెచ్‌సీ పరిధిలోని ఆరోగ్య కార్యకరనత తేజావత్ సుశీలను జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అభినందించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆమెను శాలువ కప్పి సత్కరించారు. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా సంతోసంగా ఉందని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ కష్టపడి విధులు నిర్వహించి జిల్లాకు మంచిపేరు, ఇంకా ఎన్నో అవార్డులను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శిరీష, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను పరిశీలించి పథకాల లబ్ది చేకూర్చేలా ప్రత్యేక ఆదేశాలు జారీ చేశాం

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచలం ఐటీడీఏ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని ఆయన ఆదేశించారు. దర్బార్‌లో సమర్పించిన అర్జీలలో ఎక్కువ శాతం పోడు భూముల పట్టాల కొరకు, గురుకుల, ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాల కొరకు, ట్రైకార్ సబ్సిడీ రుణాల కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి సబ్సిడీ రుణాలు ఇప్పించుట కొరకు, పట్టాలు కలిగిన పోడుభూములకు రైతుబంధు రుణాల కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు, జీవనోపాధి పెంపొందించుట కొరకు, కరెంటు, బోరు, మోటర్ల కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, గిరిజనులు అర్జీలు సమర్పించారని, గిరిజనులు సమర్పించిన అర్జీలను ప్రత్యేక రిజిస్టర్‌లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలను తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా అందించే పథకాలు లబ్ధి చేకూర్చడానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్‌రాజ్, డిఎం జిసిసి విజయ్ కుమార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏసీఎంఓ రమణయ్య, ఎస్ఓ సురేష్‌బాబు, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, డిఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఐటీడీఏ కార్యాలయంలోని సిబ్బంది దుర్గయ్య, నరేందర్, వెంకటేశ్వర్లు, సుగుణ, బాలమల్లు, రాజాచార్యులు, శ్రీనివాస్, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ 2024 కోసం లాంగ్ టర్మ్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

భద్రాచలం ప్రభాతవార్త:



2023-24 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా, రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్ తెగల బాలబాలికలకు నీట్ 2024 కొరకు లాంగ్ టర్మ్ కోచింగును టీటీడబ్ల్యూఆర్ పీవీటీజీ సీఓఈ హయత్ నగర్ నందు ఉచితంగా ఇచ్చుటకు నిర్ణయించడమైనదని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన బాలురకు 50 సీట్లు, గిరిజన బాలికలకు 50 సీట్లు, పివిటి జి బాలికలకు 26, బాలురకు 25 సీట్లు కలవని ఆయన అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొంది నీట్ 2024 విధిగా రాసి ఉండవలెనని ఆయన తెలు పుతూ, ఆసక్తిగల బాలబాలికలు ఆన్లైన్ వెబ్ సైట్‌ను సందర్శించి రూ. 200 చెల్లించి, ఆన్లైన్ ద్వారా వచ్చేనెల 3 జూలై 2023 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. అలాగే నోటిఫికేషన్ ఇతర వివరాలకు ఆన్లైన్ వెబ్‌సైట్‌ను సందర్శించి తెలుసుకోవాలని ఆయన కోరారు.

# సమాచారం మాకు బహుమతి మీకు

**-డోర్ స్టికర్‌లు అంటించిన పోలీసులు**

**-ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలం గద్దమడుగు గ్రామాన్ని సందర్శించిన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మావోయిస్టు నిర్మూలననే లక్ష్యంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్, పలువురు పోలీసు సిబ్బంది ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలం వలస గొత్తికోయ గ్రామమైన గద్దమడుగు గ్రామాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గడపగడపకు సమాచారం మాకు .. బహుమతి మీకు అనే డోర్ స్టికర్‌లను భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ పోలీసు సిబ్బందితో కలిసి అంటించారు. స్టికర్‌లపై జిల్లా పోలీసు అదికారుల ఫోన్‌నెంబర్‌లను పొందుపరిచారు. ఈ సందర్భంగా గద్దమడుగు గ్రామస్తులతో సమావేశమై భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ .. అబివృద్ధికి ఆటంకాలు కలిగిస్తూ అమాయక గిరిజన యువతను మభ్యపెట్టి, భయపెట్టి తిప్పుకుంటున్న మావోయిస్టులకు దూరంగా ఉండాలని, మావోయిస్టు సమాచారం తెలిసినట్లు అయితే డోర్ స్టిక్కర్‌లపై ఉన్న ఫోన్ నెంబర్‌లను సంప్రదించి పోలీసులకు సమాచారం అందించాలని, అందుకు పోలీసు శాఖ ద్వారా తగిన బహుమతిని పొందవచ్చునని గ్రామస్తులకు తెలిపారు. ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని ఆదివాసీలను భయబ్రాంతులకు గురి చేస్తున్న మావోయిస్టుల సమాచారం దైర్యంగా పోలీసులకు అందించాలని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్సైలు కేశవరావు, నర్సిరెడ్డి, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.